
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
ఆదివారం ▪ 13-8-2017



20

నీట మునిగిన

ఆశలు...



నీట మునిగిన నారు మళ్ళు

చెరువుకు గండిపెట్టడంతో పొలంలోకి వెళుతున్న నీరు

ఎన్నో ఆశలతో ఖరీఫ్‌కు సిద్ధమైన రైతుల ఆశలు నీటిపాలయ్యాయి... పెద్దపల్లి పట్టణ శివారులోని తాళ్ళకుంటను మిషన్‌కాకతీయలో భాగంగా మరమ్మతు చేపట్టారు. కట్ట ఎత్తుపెంచి తూములను అలాగే వదిలేసి మత్తడి నిర్మాణం ప్రారంభించారు. వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి వచ్చిన నీరు కుంట పైభాగాన ఉన్న పంట పొలాల్లోకి చేరాయి. 15 ఎకరాల్లో వరి నారుమళ్ళు నీట మునిగి చెరువును తలపిస్తున్నాయి. రైతులు ఆందోళనతో ఎమ్మెల్యేకు విన్నవించగా తూము పక్కన మట్టిని తొలగించమని పేర్కొన్నారు. మట్టిని తొలగించడంతో మత్స్యకార్మికులు ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో రైతులపై కేసు నమోదు చేయడంతో వారు లబోదిబోమంటున్నారు.

- పెద్దపల్లి టౌన్

3

- చెరువును తలపిస్తున్న పొలాలు
- తాళ్ళకుంట రైతుల ఆందోళన
- మిషన్ కాకతీయ పనులతో నీట మునిగిన పంట
- కట్ట మట్టిని తొలగించినందుకు రైతులపై కేసు



మరణించినా..

చిరంజీవిగా...

- అవయవదానంతో ప్రాణదానం
- బాధితులకు అండగా 'జీవన్‌దాన్'
- సింగరేణి కార్మికుని 'సదాశయం'
- నేడు జాతీయ అవయవదాన దినోత్సవం

10,11

- యైటింక్లయిన్‌కాలనీ

సుగ్లాంపల్లి వద్ద

గంజాయి పట్టివేత

- సుల్తానాబాద్

7

విద్యుదాఘాతంతో

రైతు మృతి

- ముత్తారం

తొలకరి జల్లులలో తడిసిన ఆనందం..

వాన చినుకులు


● తెరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రాల మాధవ్



నాకు నచ్చిన పుస్తకం

కరీంనగర్ కల్చరల్: ఫేస్‌బుక్‌లో కవిత్వాన్ని సృజిస్తున్న గుర్రాల మాధవ్ వర్ధమాన రచయితగా తనకంటూ ఒక గుర్తింపు పొందారు. మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ కరీంనగర్ బ్రాంచి మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన ఇంటర్ నుంచి కవితలు, కథలు రాయడం ప్రారంభించారు. కొద్దికాలం ఆపివేసి మళ్లీ తెలంగాణ రచయితల వేదిక నిర్వహిస్తున్న ఎన్నీల ముచ్చట్లతో తన కవిత్వానికి పదును పెడుతున్నారు. డాక్టర్ సినారె చేతుల మీదుగా ప్రతిభామూర్తి పురస్కారం, ఆచార్య ఎన్ గోపి చేతుల మీదుగా ఉత్తమ కవితా పురస్కారం అందుకున్న ఆయన ప్రస్తుతం తెలంగాణ రచయితల సంఘంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఆయనకు నచ్చిన పుస్తకం కొత్త అనిల్ కుమార్ రాసిన వాన చినుకులు దీర్ఘకవిత అంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

అనిల్‌కుమార్ కలం వర్షించిన జల్లు వాన చినుకులు. మనిషి మనుగడకు ప్రాణాధారం వర్షం. మనిషి బతుక్కి, మెతుక్కి అవసరం వర్షం. ఈ వర్షపు చినుకుల గురించి అనిల్‌కుమార్ తన మదిలో మెదిలే భావం, ఆవేదనంతా వానచినుకుల రూపంలో వర్షింపజేశారు. ఒకే వస్తువుతో ఇలాంటి దీర్ఘకవిత రాయడం అభినందనీయం. పల్లెలోని వ్యవసాయ పనిముట్లను చూసి చలించిపోయి వానచినుకులను ప్రాధేయపడ్డాడు ఒక్కసారి రావా అని, నీవు లేక పనిముట్లకు పనిలేక మూలపడ్డాయని. గగనపు మేఘాల నుంచి... జల ఖనిజం తునాతునకలై రాలుతున్నాయన్నారు. అనిల్ చేసే ప్రయోగాలకు వానచినుకులు సజీవ సాక్ష్యం. నెలతప్పిన మబ్బులు.. వాటికి పుట్టిన పిల్లలు చినుకులు అంటాడు. అద్భుతమైన ప్రయోగంలో కరిమబ్బుల చరణం విడిచి మబ్బుల బందీఖానాలో బందీ అయిన చినుకులను దీనంగా పిలుస్తూ తరుల వేళ్లలోకి దూరిపోరాదా అంటారు. ఒక సందర్భంలో నీరాకతో నిండిపోయే చెరువు ఊరికి అద్దమవుతుందంటారు. మన పనులు చేసి పెట్టడానికి పిల్లలను బతిమిలాడినట్లుగా వానచినుకులుగా పిల్లలుగా భావించి నీ అలక, హాయిగా రాలక, మా బంగారు తల్లివికదూ అంటూ చినుకులను బతిమిలాడారు. మెల్లగా కుదురుగా ఉంటే చిగురాకుల ముద్దులిప్పిస్తా అంటూ చినుకులకు ఆశ కల్పించడమనేది ఓ కొత్త అనుభూతి. కవి గోడు విని మేఘాలు వర్షించినప్పుడు నింగి నేల ప్రణయ రాగానికి వాన వీణగా మారి చినుకుల తంత్రుల్ని మీటుతూ చిటపట రాగాలతో మధుర కచేరిగా వర్ణించడం కవిలోని సంగీత అభిమానాన్ని గమనించవచ్చు. కొత్త పదాలు, ప్రయోగాలు ఈ కవితలో చాలా చోట్ల దర్శనమిస్తాయి. పుస్తకం చదువుతున్నప్పుడు తొలకరి చినుకులలో తడిసిన ఆనందం కలుగుతుంది. అనిల్ కవిత్వంలో చినుకులపై ప్రణయం, విషాదం, లాలిత్యం, కోపం ఒక్కటేమిటి? నవరసాల హావభావాలు చూడవచ్చు.



వానచినుకులు పుస్తకం

సంక్షేమానికి దూరం

మీ కోసం

● ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన కరువు

● ఐదేళ్ల కొకమారు రూ.110 రుసుముతో నమోదు చేసుకోవాలి

● ఉపయోగించుకుంటే లాభాలు ఎన్నో



పనిలో నిమగ్నమైన కార్మికురాలు

మెట్‌పల్లి టౌన్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన లేక పోవడంతో పలు రంగాల్లోని సంక్షేమానికి దూరంగా ఉంటుంన్నారు. కార్మికులు ఉపాధి క్రమబద్ధీకరణ చేసుకుంటే ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులు అవుతారు. అయిదు సంవత్సరాలకు రూ. 110 రుసుము చెల్లించి నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ, తెలంగాణ ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు గత కొంతకాలంగా విస్తృత ప్రచారం చేస్తోంది. అయినప్పటికీ కార్మికులు ఆశించిన స్థాయిలో నమోదు చేసుకోలేకపోతున్నారు. కార్మికుల ఉపాధి క్రమబద్ధీకరణపై కార్మికుల అవగాహన కోసం..

ఉపాధి క్రమబద్ధీకరణలో పాటించాల్సిన అంశాలు...

● 1996లో జారీ చేయబడిన చట్టంలో భాగంగా భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేయు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిబంధనలు ఏర్పాటు చేసింది.

● లబ్ధిదారులుగా నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడు సంక్షేమ పథకాలు అందుకోవడానికి అర్హుడే.

● ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేదా కార్మికురాలు తమ తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 18 సంవత్సరాల నుంచి 60 యేళ్లలోపు కలిగి ఉండి పేర్లను నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే సంక్షేమ పథకాలను పొందే అవకాశముంది.

● కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ముందుగా సంబంధిత దరఖాస్తు ఫారాన్ని స్థానిక సహాయ కార్మిక అధికారికి పూర్తి చేసి ఇవ్వాలి. ఇందుకు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు, రూ. 110 (అయిదేళ్ల కోమారు) చెల్లించాల్సి ఉంటుంది.

● ప్రతీ లబ్ధిదారు దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి నామినీల పేర్లను దరఖాస్తులో పేర్కొనాలి.

● ఇలా తమ పేర్లను నమోదు చేసుకున్న కార్మికులు నిర్మాణ రంగంలో 60 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ప్రభుత్వం నిర్ధేశించిన తనవంతు వాటాలో భాగంగా నెలకు రూ. 12 చొప్పున 5 సంవత్సరాలకు రూ.60 రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

● వివాహ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మిక కుటుంబానికి రూ.10 వేల ప్రోత్సాహం అందిస్తుంది. ఇందుకు ఒక సంవత్సరం ముందే సదరు కార్మికుడు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

● ప్రసూతి సహాయం కోసం ప్రభుత్వం కార్మికుడి భార్యకు లేదా కుమార్తెలకు రూ.20 వేల చొప్పున అందిస్తుంది. భార్య లేదా ఇద్దరు కుమార్తెలకు ఒక్కసారి రూ. 20 వేలను అందిస్తారు.

● సాధారణ మరణం పొందే కార్మిక కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ. 60 వేల ఆర్థిక సహాయం అందుతుంది.

● ఒక వేళ ప్రమాదం జరిగిన సందర్భాల్లో కార్మికుడు మృతి చెందితే ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది.

● కార్మికుని దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేలను అదనంగా అందిస్తారు.

● ప్రమాదంలో అంగ వైకల్యం పొందితే గరిష్టంగా ప్రభుత్వం రూ.3 లక్షల సహాయం అందు తుంది. దీంతో పాటు తాత్కాలిక వైద్య ఖర్చుల నిమిత్తం కార్మికులకు నెలకు రూ. 3 వేల చొప్పున గరిష్టంగా మూడు నెలల పాటు రూ. 9 వేల వరకు అందిస్తారు.



మెట్‌పల్లిలో పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

పథకాలపై అవగాహన కల్పించాలి...

● కొర్దాల కనకమ్మ, భవన నిర్మాణ కార్మికురాలు, మెట్‌పల్లి



భవన నిర్మాణ కార్మికులకు అందనున్న పథకాలపై సరైన అవగాహన లేకపోవడంతో ఉపయోగించుకోలేక పోతున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కేవలం నిర్వాహకులు అందిస్తున్న కూలీపైనే పనిచేసి కాలం వెళ్లదీస్తున్నాం.

భవన నిర్మాణ కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

● అనిల్ కదం, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మెట్‌పల్లి



కార్మికుల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ముందుగానే ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి. అర్హులైన ప్రతి కార్మికునికి లబ్ధి చేకూర్చడానికి సహకరిస్తాం.

ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 13-08-2017వ తేదీ ఆదివారం నాటి పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 నుండి 11-45 వరకు శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 నుంచి మ.12-00 వరకు శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 నుంచి సా.6-00 వరకు శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘుదర్శనం)
సా.7-00 నుంచి రా.9-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 నుంచి రా.10-00 వరకు శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 నుంచి రా.10-30 వరకు శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

కొత్త జిల్లాల్లో 20 శాతం

హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి

మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

తిమ్మాపూర్: కొత్త జిల్లాల్లో ఉద్యోగులు తక్కువ ఉండడం వల్ల పాలన పరంగ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల్లో ఆర్డర్ టూ సర్వే చేసి కొత్త జిల్లాలకు ఉద్యోగులను బదిలీ చేశారు. కొత్త జిల్లాలకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని ఇది వరకే ప్రభుత్వానికి విన్నవించాము.ఇది వెంటనే అమలు పర్చాలి. కొత్త, పాత ప్రభుత్వ కార్యాలయాలను పునరుద్ధరించి మరుగుదొడ్లను నిర్మించాలి. మహిళ ఉద్యోగులకు విశ్రాంతి రూమ్‌ను నిర్మించాలి.



ఉద్యోగి వాయిస్

సింగరేణి ఆర్‌జీ-1కి హరితమిత్ర అవార్డు

గోదావరిఖని : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ చేసిన మొక్కల పంపిణీ, నాటిన కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 హరితమిత్ర అవార్డుకు ఎంపికయ్యింది. గత మూడు సంవత్సరాల్లో చేసిన ప్లాంటేషన్, వనమహోత్సం, అవగాహన కార్యక్రమాలకు గాను ఆర్‌జీ-1కు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు ప్రకటించింది. అవార్డును ఈ నెల 15వ తేదీన అందజేయనున్నది. అవార్డు దక్కడంపై పలువురు సింగరేణి అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని సింగరేణి పూర్తి స్థాయిలో అమలు పరచడంతో అవార్డు రూపంలో తగిన గుర్తింపు లభించిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నీట మునిగిన ఆశలు



పొలంలో నిండిన చెరువు నీటిలో రైతులు పాట్లు

పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణ శివారులోని తాళ్ళకుంట కింద పంట సాగు చేసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తాళ్ళకుంటకు గతంలో రెండు తూములుండేవి. కుంటలో నీరు నిండగానే తూముల ద్వారా నీరు పారేది. తాళ్ళకుంట కింద వరి పంట వేసిన రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేది. అయితే మిషన్ కాకతీయలో భాగంగా కుంట పనులు ప్రారంభించి కట్ట ఎత్తు పెంచారు. రెండు తూములు తీసి మత్తడి నిర్మించాల్సి ఉండగా అలాగే వదిలేసి మత్తడి నిర్మాణం చేపట్టారు. వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు కుంటలో నీరు చేరింది. దీంతో బ్యాక్ వాటర్ పెరిగి కుంట పైభాగాన వేసిన వరి పంట నీట మునిగింది. తొమ్మిది మంది రైతులకు చెందిన 15 ఎకరాల నారు మళ్లు నీట మునిగి చెరువును తలపిస్తున్నాయి. ఇందులో చేపలు చేరి నారును తినేశాయి. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు లబోదిబోమంటున్నారు. దుక్కులు దున్ని, జంబు కొట్టి నార్లుపోసి, నాటే యించి మందులు చల్లిన తరువాత ఈ పరిస్థితి ఏర్పడింది. సుమారు ఎకరాకు పది వేల రూపాయల వరకు ఖర్చు చేశారు. ఆందోళనకు గురైన రైతులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వద్దకు వెళ్లి మొర పెట్టుకున్నారు. కొత్తగా నిర్మించిన మత్తడి పక్కన మట్టి తీస్తే సమస్య తీరుతుందని సలహా ఇచ్చారు. ఆ మేరకు రైతులు మత్తడి పక్కన ఫీటు వెడల్పుతో మట్టి తీశారు.

మట్టిని తొలగించినందుకు మత్స్యసహకార సంఘం నాయకులు 9 మంది రైతులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మట్టిని తొలగించకపోతే మరికొన్ని ఎకరాల పంట నీట మునిగేదని రైతులు పేర్కొంటున్నారు. అయితే తూములు మరమ్మతు చేస్తే సరిపోతుందని, కొత్త మత్తడి నిర్మాణం అవసరం లేదంటున్నారు రైతులు. గతంలో ఉన్న మత్తడే సరిపోతుందని, ఆ మత్తడి నిండాకా కింది పంట పొలాలకు నీరందించుకుంటూ బంధం చెరువులో కలుస్తాయని వివరిస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట నష్టపోయామని, తిరిగి మళ్లీ పంట వేస్తామన్నా సమయం దాటిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం కోసం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి విన్నవించనున్నట్లు తెలిపారు.

మాపై కేసులా..

- చిలువేరి తిరుపతి



నాకున్న మూడెకరాల్లో వరి సాగు చేసినా. మత్తడితో నీళ్లు మీదికి వచ్చినయి. ఎకరం న్నర నారు మడ్లు నీట మునిగినాయి. కుంట మట్టి తీసివేసినాం. కేసు పెట్టారు. పంట నష్టపోయి కేసుల పాలు కావాలా.

వరి మొక్కలను చేపలు తిన్నాయి

- చింతల వెంకటేశం



నీరు నిండిన వరి మడుల్లో చేపలు చేరినాయి. మొత్తం వేర్ల నుంచి పీకి తిన్నాయి. పంట పైసకు పని చేయకుండా పోయింది. మాకు పంట నష్టం ఎవరు చెల్లిస్తారు.

మేడారం తపాల కార్యాలయం తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు

● ఆన్‌లైన్ సేవల కోసమేనని తేల్చిచెప్పిన అధికారులు ● ఇక్కడనే ఏర్పాటు చేయాలని పట్టుబట్టిన ప్రజలు

ధర్మారం : మండలంలోని మేడారంలో గల తపాల శాఖ కార్యాలయం తరలింపును శనివారం గ్రామస్థులు అడ్డుకున్నారు. గత కొన్నేళ్ల క్రితం నుంచి ధర్మారం, వెల్గటూర్ మండలాల్లోని పలు గ్రామాలకు తపాల సేవలు చేశారని, ఇక్కడి నుంచి తరలించే ప్రసక్తే లేదని గ్రామస్థులు తేల్చి చెప్పారు. తరలింపు చేయడానికి మేడారం తపాల కార్యాలయానికి వచ్చిన అధికారులతో గ్రామస్థులు కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. ఉమ్మడి జిల్లాలో వెల్గటూర్ మండలం ఎండపల్లి, ధర్మారం మండలం మేడారంలోని తపాల కార్యాలయాలు అన్‌లైన్ సేవలు ప్రారంభం కాలేదని తరలించడానికి వచ్చిన పోస్టల్ తనిఖీ అధికారి లోకేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ సత్యనారాయణ ప్రజలకు నచ్చజెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి తపాల శాఖ కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశాలు జారీ చేయడంతో ఇక్కడి నుంచి తరలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మేడారంలో నెట్‌వర్క్ సిగ్నల్ రావడం లేదని దీంతో ఉన్నతధికారులు ఇక్కడి నుంచి ధర్మారం మండల కేంద్రానికి తరలించాలని సూచించారని వారు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మేడారంలో తపాల శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఇక్కడి నుంచి ఆన్‌లైన్ సేవల పేరిట ధర్మారం తరలిస్తే సహించేది లేదని గ్రామస్తులు పట్టుబట్టారు. తరలించడానికి వచ్చిన ఇద్దరు అధికారులు గ్రామస్తులు అడ్డుకుంటున్న విషయాన్ని జిల్లా తపాల శాఖ సూపరింటెండెంట్‌కు తెలియజేశారు. గ్రామస్థులు కూడా ఆయనతో ఫోన్లో మాట్లాడారు. తాము మేడారంలోనే తపాల కార్యాలయానికి శాశ్వత భవనం నిర్మిస్తామని ఆన్‌లైన్ సేవలు ఇక్కడి నుంచే అందుబాటులోకి తేవాలని వారు పేర్కొన్నారు. దీంతో తరలింపును జిల్లా సూపరింటెండెంట్ సూచన మేరకు అధికారులు నిలిపివేశారు. ఆదివారం కార్యాలయంలో చర్చిద్దామని చెప్పారు. అధికారుల తరలింపును నిలిపివేసి కరీంనగర్‌కు వెళ్లారు. తపాల కార్యాలయంను అడ్డుకున్న వారిలో ఎంపీటీసీ కట్ట సరోజస్వామి, పలువురు వార్డు సభ్యులు, వివిద పార్టీల నాయకులు ఉన్నారు.

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ వేడుకలు



జెండావిష్కరిస్తున్న మార్కపురి సూర్య

కోల్‌సిటీటౌన్: ఏఐఎస్‌ఎఫ్ 82వ ఆవిర్భావ వేడుకలు శనివారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కండేయకాలనీలో జరిగిన వేడుకలకు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మార్కపురి సూర్య హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ భారత దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం అని, 1936 ఆగస్టు 12న లక్నోలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిందన్నారు. దేశ బానిస సంకెళ్ల విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్ అన్నారు. ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం దేశంలో విద్యను నిర్వీర్యం చేయడానికి తీవ్ర కుట్రలు పన్నుతుందన్నారు. ఆ కుట్రలను వ్యతిరేకించాలన్నారు. విద్య కాషాయికరణలో భాగంగా పాఠ్యాంశాల్లో మార్పులు, చేర్పులు చేపడుతూ విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందన్నారు. వ్యతిరేకించే నాయకులపై రాజద్రోహం కేసులు పెడుతారన్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా విద్యార్థి హక్కుల సాధనలో ఏఐఎస్‌ఎఫ్ జంకేది లేదన్నారు. గోషిక పవన్, సుద్దాల అనురాజ్, సుధీర్, రాజ్‌కుమార్, తిలక్, అక్రమ్, సామ్యూల్, హరీష్, సాయి, తేజ, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి. WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

గోదావరిఖని	99854 11290	కళ్యాణ్‌నగర్	9985466605
కోల్‌సిటీ	97046 78933	జ్యోతినగర్	98662 89001
కోల్‌సిటీటౌన్	98495 33246	అంతర్గాం	94902 96195
లక్ష్మీనగర్	93466 08052	పాలకుర్తి	90003 43990
		యైటింక్లయిన్‌కాలనీ	88011 36441

సరస్వతిశిశుమందిర్‌కు 10వేల ఆర్థిక సహాయం



నిర్వాహకులకు చెక్కు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని జవహర్‌నగర్ శిశుమందిర్ హైస్కూల్‌కు శనివారం రామగుండం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాల్‌రావు శిశుమందిర్ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాల్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు, దేశభక్తి పట్ల నిబద్ధతతో తీర్చిదిద్దుతున్నది. శిశుమందిర్ స్కూల్ అని, స్కూల్ అభివృద్ధి కోసం లయన్స్‌క్లబ్ పక్షాన ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్టు చెప్పారు.

రామగుండం లయన్స్ క్లబ్ పేదల, సామాజిక కార్యక్రమాలు చేయడంలో ముందుంటుందని చెప్పారు. రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ముడతనపల్లి సారయ్య సహకారంతో శిశు మందిర్ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కొత్తకాపు సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కే రాజేందర్, సభ్యులు సారయ్య, గుండా వీరేశం, ఎల్లప్పతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామాలో ఇంటింటికి మొక్కల పంపిణీ



మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సయ్య

లక్ష్మీనగర్: రామగుండం కార్పొరేషన్‌లోని 10వ డివిజన్ జనగామలో హరితహారంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ కార్పొరేటర్ జనగామ నర్సయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మహిళలకు సుమారు వెయ్యి పండ్ల, టేకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. మనవాళికి మొక్కలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఆయన తెలిపారు. మొక్కలను ప్రతిఒక్కరు బాధ్యతగా రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తెరశాల, నారాయణ, లక్ష్మి, మల్లమ్మ, రాజేశ్వరి, జయ,పైడిద్ద రాజు, భీమన్న, పోషం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

7ఎల్ఈపీ ప్రమాదంలో కార్మికుడికి తీవ్రగాయాలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 పరిధిలోని 7ఎల్ఈపీ గనిలో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో హాలర్ ఆపరేటర్ కల్వల మల్లయ్య తీవ్రంగా గాయపడ్డాడు. సెకండ్ షిఫ్టు సమయంలో గనిలోపల విధులు నిర్వహిస్తున్న మల్లయ్యకు టబ్బులు తగలడంతో కుడికాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. హుటాహుటిన అధికారులు గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వీఆర్ఎస్ సాధన, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో వీఆర్ఎస్ సాధించడం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడడమే సింగరేణి కార్మిక సంఘం ప్రధాన ఎజండాగా యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కాలనీలో జరిగిన సికాసం జనరల్‌బాడీ సమావేశంలో నాయకులు పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంథని మల్లేష్, దుర్గాప్రసాద్‌లు మాట్లాడారు. సింగరేణి కార్మికుల కష్టాలను తెలుసుకునేందుకు మందకృష్ణ సింగరేణి వ్యాప్తంగా పర్యటించి యూనియన్ అవసరమని సికాసంను స్థాపించినట్టు తెలిపారు. వీఆర్ఎ స్ సాధనకు దశలవారి ఆందోళనలు చేసినట్టు తెలిపారు. వీఆర్ఎస్ సాధించడానికి ఆందోళనలు చేయనున్నట్టు తెలిపారు. కోల్‌బెల్ట్ యువతకు ఉపాధికి వనరుగా ఉ న్న సింగరేణి సంస్థకు తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌లు కేటాయించడానికి సికాసం ఉద్యమ బాటపట్టనున్నట్టు తెలిపారు. కార్మిక సంఘాల నాయకులపై కక్షసాధింపు ధోరణిని వ్యతిరేకిస్తున్నట్టు సికాసం నాయకులు తెలిపారు. వీఆర్ఎస్ ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలని, కోడ్‌ఆఫ్ డిసిప్లేన్ మార్చాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగను న్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మందకృష్ణను సంప్రదించాక నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. కాంట్రాక్టు కార్మిక విభాగం నూతన కమిటీని త్వరలో ప్ర కటించనున్నట్టు మంథని మల్లేష్, దుర్గాప్రసాద్‌లు తెలిపారు. ఈసమావేశంలో సింగరేణి 11డివిజన్లకు చెందిన నాయకులు సోమన్న, పోషం, గజ్జల దుర్గయ్య, కొంరయ్య, శంకర్, మల్లేష్, పోచన్న, కిషన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన 11ఏరియాల ప్రతినిధులు

రాజకీయ భిక్ష పెట్టిన శ్రీధర్‌బాబుపై విమర్శలా?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బయ్యపు మనోహర్‌రెడ్డి

అంతర్గాం: కాంగ్రెస్ పార్టీ జెండాలో రాజకీయ లబ్ది పొంది మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై అవినీతి ఆరోపణలు చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ అతని అవకాశవాద, స్వార్థబుద్ధికి సాక్షిగా మిగులుతున్నాడని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బయ్యపు మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టు నిర్మాణం జరిగిన వాస్తవాన్ని గుర్తించకుండా రాజకీయ బిక్ష పెట్టిన శ్రీధర్‌బాబు గురించి మాట్లాడే అర్హత రఘువీర్ సింగ్‌కు లేదన్నారు. విలేరుల సమావేశంలో సర్పంచ్ పర్వేని శ్రీనివాస్, తెల్ల కనుకయ్య, అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్‌లో..

కళ్యాణ్‌నగర్: వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, మధు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర అధ్యక్షుడు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, బొమ్మక రాజేష్, ముస్తాఫా, రవియాదవ్, శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. మంథనిలో ఎలాంటి అభివృద్ధి జరుగడం లేదని, దీనికి నిదర్శనం మండలంలోని పుట్టపాక గ్రామంలో 200మంది టీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారని, వారే స్వయంగా చెప్పారన్నారు. మూడేళ్లలో ఎలాంటి అభివృద్ధి పని చేయలేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని చెబుతున్నారని, అప్పుడు శ్రీధర్‌బాబు వెంట ఉన్న మధు, రఘువీర్‌సింగ్ ఎన్ని ముడుపులు తీసుకున్నారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుండేటి రాజేష్, కార్పొరేటర్ మారెల్లి సుశీలారాజిరెడ్డి, దామోదర్‌రావు, సదానందం, కేశవులు ఒ క ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీపాదరావు, శ్రీధర్‌బాబుల ద్వారానే మంథని అభివృద్ధి చెందిన విషయాన్ని పుట్టమధు గుర్తుంచుకోవాలన్నారు. శ్రీధర్‌బాబుకు పెరుగుతు న్న ఆదరణను చూసి ఓర్వలేకను ఎమ్మెల్యే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని, ది గజారుడు వ్యాఖ్యలు చేయకుండా అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు.

స్వాతంత్ర్య వేడుకలను విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 డివిజన్‌లో ఈనెల 15న 71వస్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జీఎం విజయబాబు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం అన్ని గనులపై జాతీయ పతాకాలను ఆవిష్కరించనున్నామని, 9.30గంటలకు సీఈఆర్ క్లబ్‌లో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు జీఎం తెలిపారు. ఉత్సవాల్లో డివిజన్ నుంచి ఎంపిక చేసిన ఏడుగురు కార్మికులను సన్మానించనున్నట్టు తెలిపారు. ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికైన ఓసీపీ-3 కార్మికుడు వెంకటేశ్వర్‌ను కొత్తగూడెంలో జరిగే వేడుకల్లో సంస్థ సీఎండీ శ్రీధర్ సన్మానిస్తారని తెలిపారు. 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కార్మికుల కుటుంబీకులు, కాలనీ వాసులు అధి కసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావే శంలో పీఓ రమేష్, డీజీఎంలు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, ఎన్విరాన్‌మెంట్ అధికా రి రాజారెడ్డి, పర్సనల్ అధికారులు అరవిందరావు, రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్ఓ జాన కిరామారావు తదితరులు పాల్గొన్నారు.



జీఎం

బీజేపీ జిల్లా కార్యదర్శిగా నరహరి



నరహరి

లక్ష్మీనగర్: బీజేపీ జిల్లా కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన జక్కుల నరహరి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తనను నియమించిన అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బల్మూరి వనిత, కార్యదర్శి ఎస్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజేందర్‌కు నరహరి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

టీఆర్ఎస్ పార్టీవి బోగస్ వాగ్దానాలు

కమాన్‌పూర్: టీఆర్ఎస్ పార్టీ బోగస్ వాగ్దానాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని పెద్దపల్లి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ అక్బర్ అలీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో చేసిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని అన్నారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మైనార్టీలకు పండగలకు బట్టలు, పంపిణీ చేస్తూ మభ్యపెడుతూ మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల మెనిఫేస్టోలో ఎస్సీలకు 3ఎకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం, లక్ష ఉద్యోగాలు, కేజీ టూ పీజీ అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణను ఇస్తే నేడు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబంలోని నలుగురే అధికారం చలాయిస్తున్నారని అన్నారు. ప్రాజెక్టల రీడిజైనింగ్ పేరిట అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ అక్బర్ అలీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావు, మల్యాల మహేష్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రఫీఖ్, గాండ్లమోహన్, ఇక్బాల్, రఫీఖ్, షబ్బీర్, ఎండీ మునర్‌దిల్లు అఫ్సర్, వజీర్, తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగించాలి

మంథని: మండలానికి మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువును పొడగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత సంఘాల నాయకులు మంథని లింగయ్య, కడారి సతీష్, చిట్యాల లింగయ్యలు శనివార కోరారు. రుణాల మంజూరు కోసం ఈనెల 15 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా వరుసగా నాలుగు రోజులు సెలవుదినాలు వస్తుండటంతో గడువును పొడగించాలని కోరారు. లేనిచో నిరుపేద దళిత యువతకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు

పత్తిలో వేరుకుళ్ళు తెగులుపై జాగ్రత్తలు వహించాలి

ముత్తారం: మండలంలోని లక్కారం గ్రామంలోని పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఎంపీపీ అత్తె చంద్రమౌళి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి చేన్లల్లో ప్రస్తుతం ఎక్కువగా వేరుకుళ్ళు తెగుళ్ళు సోకుతున్నట్లు తెలిపారు. వేరుకుళ్ళు లక్షణాలు పత్తి మొక్కలు ఒక వరుసలో లేదా గుంపులుగాగాని ఆకులు ఎండిపోయి రాలిపోతాయని తెలిపారు. తెగులు సోకిన మొక్కను భూమి నుంచి తీసి వేరుచూస్తే బ్రౌన్ కలర్‌లో ఉంటుందని ఆయన తెలిపారు. వీటి నివారణ కోసం కాపర్, ఆక్సిక్లోరైన్, రెడోమిల్, కొన్జెడ్, 19-19-19 వంటి రసాయనాలను మిశ్రమాలలో కలుపుకొని పిచికారి చెయ్యడం వల్ల ఫలితం ఉంటుందని ఏఓ సూచించారు.

మైదంబండలో తల్లిపాల వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు

ముత్తారం: మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ పరిధిలోని పోతారం, హరిపూరం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, పిల్లలకు ముర్రుపాల అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ముర్రుపాలల్లో వ్యాధి నిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డలకు పాలు ఇవ్వడం వల్ల వారి మధ్య అనుబంధం పెరుగుతుందని అలాగే రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. కాన్పు కాన్పుకి దూరం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్కల అశోక్, ఎంపీటీసీ చెల్కల లింగా భవాని, అంగన్‌వాడీ కార్యకర్తలు కల్ల శోభ, బతుకమ్మ, సుజాత, శారద, సరోజన, ఏఎన్ఎం శోభరాణి, పుష్పలత, శశికల పాల్గొన్నారు.

ఉత్తమ కార్మికులు వీరే..

మంథని(రామగిరి): సింగరేణి ఆర్‌జీ-3, ఏపీఏ డివిజన్ లలో ఉత్తమ కార్మికులను ఎంపిక చేసింది. శనివారం ఉత్తమ కార్మికుల పేర్లను ప్రకటించారు. వారిలో ఆర్‌జీ-3కి చెందిన ముప్ప రాంచందర్‌రెడ్డి(ఈపీ ఆపరేటర్), ఎం.ఏ. శకీల్ జానీ (ఈపీ ఎలక్ట్రిషియన్), రమేష్ కుమార్(ఈపీ వెల్డర్), వీర్ల రాజయ్య(కన్వేయర్ ఆపరేటర్), పులి కొండల్‌రెడ్డి (ఈపీ ఎలక్ట్రిషన్), కున్‌సోత్ క్రిష్ణ(ఈపీ ఆపరేటర్), ఏపీఏకి చెందిన బోంపల్లి వెంకటేశ్వర్‌రావు(ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్), చిప్ప శ్రీనివాస్(ఓవర్‌మేన్), జంగ కోమురారెడ్డి(హెచ్‌వోఎం జీడీకే), పుప్పల నర్సింగరావు(హెల్పర్)లు ఉన్నారు. వీరిని స్వాతంత్ర దినోత్సవం రోజున ఆర్‌జీ-3, ఏపీఏ జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డిలు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సన్మానం చేయనున్నారు.

ఆర్‌జీ-3 అధికారులపై సింగరేణి చైర్మన్‌కు ఫిర్యాదు చేస్తాం

● ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్

మంథని(రామగిరి): పొట్టకూటి కోసం చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులపై ఆర్‌జీ-3 అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై సింగరేణి సంస్థ చైర్మన్, డైరెక్టర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెంటనరీ కాలనీలో కొన్నేళ్లుగా పొట్టకూటి కోసం చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటున్న వారిని ఇబ్బం దులకు గురిచేస్తూ బడా వ్యాపారులకు న్యాయం చేస్తున్నా రని టేల రిపేరు, రేకుల ధ్వంసం, మిషన్ కాకతీయ పనులలో భాగంగా తీసివేసిన గోడలతో, వర్షాలకు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్‌జీ-3 అధికారులకు మొరపెట్టుకుంటే వారిని వారిని కార్యాలయ చుట్టూ తిప్పించుకుంటున్నారని వారికి ఎలాంటి న్యాయం చేయడం లేదన్నారు. బడా వ్యాపారులకు మాత్రం వారు అధికారులు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్న ఆర్‌జీ-3 అధికారులపై చర్యలు తీసుకోవాలని, అలాగే చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిర్యాదు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కట్ల సంతు, తీగల శ్రీధర్, శ్రీనివాస్, ఎండి నబి తదితరులు పాల్గొన్నారు.

మంత్రపురి బిడ్డలందరిని ప్రేమతో గౌరవిస్తాం

● ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: వివిధ రంగాల్లో రాణిస్తూ మంథని పేరును దేశ, విదేశాల్లో చాటి చెబుతున్న మంత్రపురి బిడ్డలందరిని సత్కరిస్తూ గౌరవిస్తామని ఎమ్మెల్యే పుట్ట మధు స్పష్టం చేశారు. 2016లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి అవార్డు అందుకున్న మంథ నికి చెందిన రంగి సత్యనారాయణను శనివారం ఎమ్మెల్యే పుట్ట మధు ఘనంగా సత్కరించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు. 2016లో దక్షిణ భారతదేశం నుంచి రాష్ట్రపతి పుర స్కారానికి రంగి సత్యనారాయణ ఒక్కరే ఎంపికై ఇలాంటి పురస్కారాన్ని పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి మంథనివాసి కావడం ఇక్కడి వారందరికి గౌర్వకారణమన్నారు. ఇలాంటి వారందరిని అవకాశం క లిగినప్పుడల్లా సత్కారిస్తామన్నారు. సన్మానగ్రహిత రంగి సత్యనారాయణ మాట్లాడుతూ అలస్యంగానైనా స్వగ్రా మంలో ఎమ్మెల్యే పుట్ట మధు సమక్షంలలోట సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ పుట్ట శైలజ, టీఆర్ఎస్ నేతలు కొండ శంకర్, తగరం శంకర్‌లాల్, పీడీ కొమురోజు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



సత్యనారాయణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

బీసీ విద్యార్థి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

మంథని: బీసీ విద్యార్థి మహాసభ కరపత్రాలను ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం ఆవిష్కరించారు. ఈనెల 18న రవీంద్రభారతిలో నిర్వహించే మహాసభకు సంబంధించిన కరపత్రాలను మధు ఆవిష్కరించి పంపిణీ చేశారు. సభ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, టీఆర్ఎస్ నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, కొండ శంకర్, తగరం శంకర్ లాల్, వేల్పుల గట్టయ్య, డేగ కుమార్, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీలకు 50 యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చాం'

మంథని: తమ ప్రభుత్వం అధికా రంలో ఉన్నంత కాలం ఎస్సీ, ఎస్టీ ఇండ్లకు 50 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇచ్చామని కాంగ్రెస్ నేతలు కొత్త శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే, వొడ్నాల శ్రీని వాస్, నూకల బానయ్యలు స్పష్టం చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కరెంటు విషయంలో మాజీ శ్రీధర్‌బాబు దళితులను తప్పుదారి పట్టిస్తున్నాడని ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత వరకు దళితులకు ఇందిరమ్మ పథకంలో రూ. 250 కరెంట్ మీటరు ఇవ్వడం తోపాటు ప్రతి ఇంటికి 50 యూనిట్లు ఉచితంగా కరెంట్ సరఫరా చేశామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాంక విజిలె న్స్ విచారణ పేరుతో దళితులపై కరెంట్ కేసులు నమోదు చేస్తుందని విమర్శిం చారు. గ్రామాల్లో, దళిత వర్గాల్లో శ్రీధర్‌బా బుకు, కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఇలాంటి ఆరోపణలు చేస్తు న్నారన్నారు. వీటిని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నేతలు పేర వేన లింగయ్యయాదవ్, అజీం, పుప్పాల తిరుపతి, పోతరవేన క్రాంతి కుమార్, జంజర్ల శేఖర్, ఆకుల శ్రీను, ప్రవీణ్, కిర ణ్, రాజశేఖర్, దేవేందర్, సది తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ఎల్ చెక్కుల పంపిణీ

కమాన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు పంజ సులోచన, పులిపాక లక్ష్మిలకు ఒక్కొక్కరికి 12వేల రూపాయల బిల్లులు మంజూరుకాగా శనివారం సర్పంచ్ కొంతం సత్యనారాయణ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఖలీమోద్దీన్, వార్డు సభ్యుడు మందరాజు ఉన్నారు.

కార్మికోద్యమాల్లో ధృవతార కేఎల్ మహేంద్ర

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికోద్యమాల్లో ధృవతారగా నిలిచిన నాయకుడు కేఎల్ మహేంద్రని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన కేఎల్ మహేంద్ర 10వవర్ధంతి సభలో ఏఐటీయూసీ శ్రేణులు మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పి ంచారు. ఈసందర్భంగా మాట్లాడారు. యూనియన్ ఎదుగుల కోసం సొంత ఆస్థుల ను అమ్మిన నిజమైన ట్రేడ్‌యూనియన్ నాయకుడు మహేంద్రనే అన్నారు. దేశంలో ని సంఘటిత, అసంఘ టి తరంగాల్లోని వేలాది కార్మికులను చైతన్యపరిచి విలువైన హక్కులను సాధించిపెట్టిన నేతఅని, సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా సా ధి ంచిన ఘనత మహేంద్రకే దక్కుతుందని ప్రకాష్ పేర్కొన్నారు. కేఎల్ మహేంద్ర ఆ శయాలను సాధించడంతోనే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్టని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అన్నారావు, శ్యాంసన్, కొండ్ర సత్యనారాయణ, రామస్వామి, నసీమొద్దీన్‌ఖాన్, యాదగిరితోపాటు పలువురు యూనియన్ కార్యకర్త లు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో..

లక్ష్మీనగర్: కార్మికోద్యమ నేత దివంగత కేఎల్ మహేంద్ర కార్మికవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎం నారాయణ అన్నారు. శనివారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్‌రావుభవన్‌లో కేఎల్ మహేంద్ర 10వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా ఇప్పించిన ఘనత మహేంద్రకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు వేల్పుల నారాయణ, మేరుగు రాజయ్య, గౌతం గోవర్ధన్, మడ్డి ఎల్లయ్య, రఘు, రాజేంద్రప్రసాద్, గంగాధర్, బుర్ర భాస్కర్, రామస్వామి పాల్గొన్నారు.



మహేంద్ర చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సర్వాయిపాపన్న జయంతిని విజయవంతం చేయాలి



సమావేశంలో గీత కార్మిక సంఘం నాయకులు

లక్ష్మీనగర్: రామగుండం బీ పవర్‌హౌస్ వద్ద సోమవారం నిర్వహించనున్న బడుగుల ఆరాధ్యదైవం సర్వాయి పాపన్న 367వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం సత్తయ్యగౌడ్, రామగుండం నియోజకవర్గ కన్వీనర్ మండ రమేష్, సీనియర్ జర్నలిస్టు కోల లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేని గీత కార్మికుడైన పాపన్న అద్భుతమైన వాక్ చాతుర్యంతో కులాలకతీతంగా బీసీ మైనార్టీ వర్గాలను చేరదీశారని, వారి విముక్తి కోసం గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటుచేసి పోరాటం చేసిన యోధుడని తెలిపారు.

అంతటి వీరుడైన సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరానికి అందించాలనే ఉద్దేశ్యంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలోని గౌడకుల బాంధవులు, ఇతర బీసీ వర్గాల వారు కుల, మతాలకతీతంగా ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో నాయకులు మల్లన్నగౌడ్, మల్లికార్జున్, బాలసాని స్వామిగౌడ్, దశరథం, సురేందర్, రాజుగౌడ్, పద్మ, జయంతి పాల్గొన్నారు.

సీనియర్ ఫొటో గ్రాఫర్ పరుశరాములు మృతి

- సంతాపసూచకంగా స్టూడియోలు బంద్

అంతర్గాం: రామగుండం పటట్టం సీనియర్ ఫొటో గ్రాఫర్ జూలపల్లి పరుశరాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతికి సంతాప సూచకంగా ఫోటో స్టూడియోలు బంద్ చేసి అతని ఆత్మశాంతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో ఎం రామస్వామి, రాయలింగు, బండారి ప్రవీణ్, కనకపాల్, శంకర్, నవీన్, ఆనంద్, మనోజ్, రమణ, రాజు, సాయిచరణ్ పాల్గొన్నారు.

రేపు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

కళ్యాణ్‌నగర్: కృష్ణాష్టమి వేడుకలను సోమవారం గోదావరిఖని శారదానగర్‌లోని విశ్వహిందూ పరిషత్ స్వర్ణ జయంతి మందిరంలో ఘనంగా నిర్వహించనున్నట్టు వీహెచ్‌పీ నగర కార్యదర్శి పిన్నంటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వేపూరి రాములుగౌడ్ తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలోని పాఠశాల విద్యార్థులు కృష్ణడు, గోపికల వేషధారణలతో పాల్గొనాలని, ఉత్తమ వేషధారణకు బహుమతులు అందజేయనున్నట్టు వారు తెలిపారు

పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా రాచర్ల శ్రీనివాస్

అంతర్గాం: అంతర్గాం మండల పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కుంట రామన్న ఎంపికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా నంద రమేష్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా జీ రాజమణి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం నారాయణ, కే శ్రీనివాస్, జొన్నల రవీందర్, ఏ రమేష్, స్వప్న పాల్గొన్నారు..

పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు

గోదావరిఖని ఏసీపీ	- 9440795133
గోదావరిఖని వన్‌టౌన్ సీఐ	-9440795110
గోదావరిఖని టుటౌన్ సీఐ	- 9440795120
గోదావరిఖని ట్రాఫిక్ సీఐ	-9440795140

బస్ డిపో అధికారులు

గోదావరిఖని డిపో మేనేజర్	- 959225922
గోదావరిఖని బస్టాండ్	- 08728 -24589

రామగుండం కార్పొరేషన్ అధికారులు

కమిషనర్ జాన్ శామ్‌సన్	9849905878
ఎస్‌ఈ మల్లికార్జునుడు	8333024762
ఏసీపీ(టౌన్‌ప్లానింగ్) శ్యామ్‌కుమార్	9491054585
ఆడిట్ డైరెక్టర్ చుక్కయ్య	9491054591
మేనేజర్ వెంకటేశ్వర్లు	9491054587

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

లక్ష్మీనగర్: గోదావరిఖనిలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ తల్లివిగ్రహం ప్రాంగణంలోని జయశంకర్ లైబ్రరీలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపకులు రామామృత రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రామనాథన్ జయంతిని పురస్కరించుకుని ఎన్‌టీపీసీ, సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంతంలోని బీడీసీ సెంటర్లలో ఉచితంగా వైఫై సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. లైబ్రరీ అధ్యక్షుడు ఆమంచ గౌతం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఏలేశ్వరం వెంకటేష్, జేవీ రాజు, పాఠకులు సత్యనారాయణ, నరసింహ, రవి, పాషా, కిశోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గ్రంథాలయ సభ్యులు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రమిస్తున్నారు

- ఎంపీపీ ఆడెపు రాజేశం



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశం

అంతర్గాం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఆర్‌టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ నిరంతరం శ్రమిస్తున్నారని రామగుండం ఎంపీపీ ఆడెపు రాజేశం అన్నారు. శనివారం కుక్కలగూడూరు, వేంనూరు గ్రామాల్లో నిర్వహించిన టీఆర్ఎస్ గ్రామ కమిటీల అభివృద్ధి సమీక్షా సమావేశాలకు హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపీపీ ఆడెపు రాజేశం అన్నారు. ఈ సమావేశాల్లో పాలకుర్తి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షులు పత్తి సంజీవ్, సర్పంచ్ పొన్నం లతసత్తెయ్య, బొంకూరి శంకరయ్య, ఎంపీటీసీ బొడ్డు రాయమల్లు, మార్కెట్ డైరెక్టర్ కొండ నారాయణగౌడ్, గోంద్ర చందర్, గంగయ్య, పన్నాల లక్ష్మణ్, అనీల్‌కుమార్, సందీప్, రామగౌడ్ పాల్గొన్నారు.



సినిమా గైడ్

రాజేష్	:	లై
ఊర్వశి	:	జయజానకినాయక
శ్రీనివాస	:	నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	:	ఫిదా

గ్రామీణ కళలకు పూర్వ వైభవం తెస్తాం

ఎలిగేడు: గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగవుతున్న డప్పు కళలకు పూర్వవైభవం తేవడానికి కృషి చేస్తున్నట్లు మథర్థెరిస్సా ట్రస్టు అధ్యక్షుడు దేవశ్రీనివాస్, ప్రముఖ డప్పు కళాకారుడు కళా వెంకట్రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం డప్పు శిక్షణ కేంద్రం భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న గ్రామీణ కళలకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ మండిగ రాజనర్సు, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, ట్రస్టు సభ్యులు లక్ష్మణ్, సంతోష్ కుమార్, విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుడుగుల మహేందర్, చలెందుల చంద్రశేఖర్‌యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

ఓదెల : పెనుముప్పు నుంచి బయటపడేందుకు మన వృక్షసంపద మానవాళికి రక్షణగా ఉంటుందని, అందుకే నాటిన మొక్కలను సంరక్షించాలని సర్పంచ్ ఖైరున్నీసా తాజ్ అన్నారు. మండలంలోని కొలనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీ మాట్లాడుతూ మొక్కలను కాపాడితే అవి గ్రామంలోని కాలుష్యాన్ని నివారించి అందరికి ప్రాణవాయువును ఇస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో 150 మొక్కలను నాటారు. అలాగే మరో 150 మొక్కల కోసం గుంతలు సిద్ధం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఖైరున్నీసాతాజ్, ఎంపీటీసీ ఐరెడ్డి రేణుకావెంకట్‌రెడ్డి, డాక్టర్ ఉషారాణి, ఉపసర్పంచ్ కమల, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు: స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం హరితహారంలో భాగంగా బిలీవర్ చర్చి ఆధ్వర్యంలో చర్చి ఫాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మొక్కలు వాతావరణానికి దోహదం చేస్తాయన్నారు. తమ స్వచ్ఛంద కార్యక్రమాల్లో భాగంగా మిగితా పాఠశాలలో కూడా మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ సత్యప్రసాద్‌రాజు, రమేష్, మెస్సెస్‌పాల్, విజయకరణ్‌రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




కొలనూర్‌లో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, ఎలిగేడులో మొక్కలు నాటుతున్న ఫాస్టర్ సురేష్

రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి

కాల్వశ్రీరాంపూర్ : రిటైర్డ్ సింగరేణి కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నెర్వట్ల నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన రిటైర్డ్ సింగరేణి కార్మికుల సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్డ్ సింగరేణి కార్మికులకు రూ.10 వేల పెన్షన్ పెంచాలన్నారు. మిలటరీ వారికి ఇచ్చే విధంగా ఒకే ర్యాంకు, ఒకే పెన్షన్ కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల మండల అధ్యక్షుడు సిలివేరు రాజయ్య, రిటైర్డ్ ఉద్యోగులు జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్, భైరం శంకర్, ప్రభాకర్, చొప్పరి రాజయ్య, కాదాసి ఎల్లయ్య, పోతరవేన రాయమల్లు, మచ్చాలు, పాసికంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయికి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న సత్యనారాయణ

ధర్మారం : మండలంలోని మేడారం బాలుర గురుకుల విద్యాలయంలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో బ్రిలియంట్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయి క్రీడల్లో వాలీబాల్ పోటీల్లో బ్రిలియంట్ మోడల్ స్కూల్‌కు చెందిన ప్రసాద్, సాయికుమార్, సాయిచరణ్, నిఖిల్, కిరణ్, చున్‌హార్ అనే విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరిని జోనల్ స్థాయికి అధికారులు ఎంపిక చేయడం పట్ల శనివారం పాఠశాలలో ఆరుగురు విద్యార్థులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ అభినందించి సన్మానించారు. వీరికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఈటీ తిరుపతి, స్కూల్ ఇన్‌చార్జి షణ్ముఖరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మడిపల్లిగ్రామపరిధిలోని అంకంపల్లికి చెందిన శిలారపు శ్రీనివాస్ మృతిచెందగా మృతుని తండ్రి సర్పంచ్ శిలారపు మల్లయ్యను కాంగ్రెస్ నాయకులు ఈర్ల కొమురయ్య పరామర్శించారు. ఆయనవెంట కుంభం సంతోష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉపాధిహామీ కూలీ డబ్బులు అందేదెప్పుడు..?

కాల్వశ్రీరాంపూర్ : ఉపాధిహామీ కూలిలు డబ్బులు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో వారు కూలీ డబ్బుల కోసం ఈజీఎస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కూలీ డబ్బులు అడిగితే రేపు, మాపు వస్తాయంటూ పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారనీ ఈజీఎస్‌లో పనిచేసిన కూలిలు వాపోతున్నారు. కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన చెందిన కూలీలు గత సంవత్సరం హరితహారంలో భాగంగా మండల కేంద్రంలో పాండవుల గుట్టపై నాటిన మొక్కలకు రక్షణగా ఉన్నారు. పాండవుల గుట్టపై గత సంవత్సరం క్రితం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో సుమారు సుమారు పదిహేను వేల మొక్కలు నాటారు. వీటిని కాపాడేందుకు అధికారులు 20 మంది కూలీలను నియమించింది. వీరు మొక్కలకు నీళ్ల పడుతూ పశువులు మేయకుండా పొద్దున 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కావలిగా ఉన్నారు. వీరికి ఒక్కో మొక్కకు నెలకు 5 రూపాయలు చెల్లిస్తామన్న ఈజీఎస్ అధికారులు చెప్పారు. కాగా ఈ విధమైన ఒప్పందంతో పనులు చేసిన కూలిలు మొక్కలను సంరక్షించారు. వీరికి నెలనెల డబ్బులు రాకపోవడంతో కొందరు మధ్యలోనే పనులు మానివేశారు. దీంతో చాలావరకు మొక్కలు ఎండిపోయాయి. కొందరికి మాత్రం కొన్ని డబ్బులు మాత్రం వచ్చాయి. పూర్తిమొత్తం డబ్బుల కోసం ఈజీఎస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని కూలిలు వాపోతున్నారు. ఎక్కువ రోజులు పనిచేసినా తక్కువగా కూలీ చెల్లిస్తున్నారని, శ్రమకు తగ్గ కూలీ ఇవ్వడం లేదని ఈజీఎస్ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ కూలీ డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయని చెప్పుతున్నారని, కానీ ఇంతవరకు రాలేదన్నారు. ప్రతి రోజు కూలి చేస్తే, సెలవు రోజుల్లో ఎలా చేశారని ఈజీఎస్ సిబ్బంది తమను ప్రశ్నిస్తున్నారని కూలిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెలవు రోజుల్లో కూలీ రేటు కట్టివ్వమంటున్నారని కూలిలు వాపోతున్నారు. సెలవులు పోనూ మిగితా రోజుల్లో చేసిన పనులకు కూలీ కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పని చేసిన కాలం డబ్బులు వచ్చేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఈజీఎస్ కూలిలు కోరుతున్నారు.

మా కుటుంబాన్ని ఆదుకోవాలి
- మద్దుల దుర్గయ్య, కూలి



పాండవుల గుట్టపై పెట్టిన మొక్కలకు కావాలిగా 9నెలల 18రోజులు పనిచేసిన. ఉదయం 9 గంటలకు పోతే సాయంత్రం 5 గంటల వరకు పనిచేశాము. మొక్కకు రూ.5 కట్టిస్తానన్నారు. కూలీ డబ్బులు చెల్లించి మా కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా
- చెవుల రాయమల్లు, కూలి



ఈజీఎస్‌లో పని చేసి కూలీ డబ్బుల కోసం ఉపాధిహామీ కార్యాలయం చుట్టూ నెలల కొద్ది తిరుగుతున్నాను. నెలల కొద్ది పనిచేస్తే కేవలం రూ.2100 మాత్రమే వచ్చినయి. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి పని చేసిన కాలం కూలీ డబ్బులు చెల్లించాలి.

ఉన్నతాధికారులకు నివేదించాం
- మంజుల, ఏపీఓ



పాండవుల గుట్టకు పనిచేసిన కూలీల డబ్బులు విషయంపై అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కూలీలకు పనిదినాల కొన్ని డబ్బుల వచ్చినయి. మరి కొన్ని డబ్బులు రావల్సి ఉంది. పని దినాల డబ్బులు కూలీల ఖాతాలో జమ చేయడం జరిగింది.

ఇంటర్వ్యూ



పారిశుధ్యంపై ప్రత్యేక కృషి
రమాదేవి, ఈఓపీఆర్‌డీ, జూలపల్లి

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ఏ విధంగా కృషి చేస్తున్నారు?

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులను. సర్పంచ్‌లకు ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ పారిశుధ్య నిర్వహణ లోపాలు జరుగకుండా చూస్తున్నాం.

గ్రామాల్లో ఆరుబయట బహిర్భూమికి పోకుండా ఎలాంటి చర్యలు చేపడుతారు?

గ్రామాల్లో అలాంటి పరిస్థితులు లేవు. ఉన్నట్లేయితే వాటికోసం గ్రామాల్లో ప్రత్యేక కమిటీలు వేసి అరికడుతాం.

మండలంలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయా?

ఏ గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేవు. ఉంటే వెంటనే పరిష్కరించేందుకు తగిన విధంగా కృషి చేస్తాం.

\- జూలపల్లి

సినిమా గైడ్

సంగీత -ఫిదా
శ్రీనివాస- జయజానకినాయక

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్ : ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆ సంఘం నాయకులు మండల కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిందన్నారు. మన దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, ఆసంపల్లి కిషోర్, ప్రవీణ్, గణేశ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల : నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పెద్ద దిక్కుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలు కనుమరుగవుతుంటే, మరోపక్క ప్రైవేటు పాఠశాలలపై సీఎం కన్నతల్లి ప్రేమ చూపుతున్నారని ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్, ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య 81వ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధికంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. రేషనలైజేషన్ పేరిట ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఫీజురీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కావపోవడంతో ఎంతో మంది విద్యార్థులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆవిర్భావ వేడుకల అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బోయశ్రావణ్, రాజు, ఈర్ల రఘువరన్, అజయ్, మహేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీ మాస్ మహాసభ విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్ : ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17న గోదావరిఖనిలో నిర్వహించే టీ మాస్ మాహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకుడు యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ సమావేశానికి గద్దర్‌తోపాటు విమలక్క, వెస్లీ, ప్రొఫెసర్ కంచె ఐలయ్య తదితరులు వస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు రుణాలు, దళితులకు మూడెకరాల భూమి, ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు తదితర సమస్యలపై ఐక్య వేదిక సభలో చర్చిరచనున్నట్లు పేర్కొన్నారు. మాస్ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

‘శ్రీధర్‌బాబుపై విమర్శలు తగవు’

జూలపల్లి: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్‌కు రాజకీయ భిక్షపెట్టింది కాంగ్రెస్‌పార్టీ మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కుటుంబమేనని గుర్తుంచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీధ ర్‌బాబుపై స్థాయికి మించిన విధంగా రఘువీర్‌సింగ్ మాట్లాడటం తగదని వారు హితవు పలికారు. కాంగ్రెస్‌పార్టీని, శ్రీధర్‌బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండు సంజీవ్, నాయకులు కోరుకంటి స్వామి, గొడిసెల రవి, మెండె తిరుపతి, మా శ్రీనివాస్, లక్ష్మినారాయణ, కోరెపు సంపత్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ఎలిగేడు : మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ ఆరు నెలల క్రితం రైలు ప్రమాదంలో మరణించింది. ఈ మేరకు శనివారం ఆమె కుటుంబానికి రూ.2 లక్షల విలువగల చెక్కును బీమా కంపెనీ అధికారులు అందజేశారు. చంద్రమ్మ బతికుండగా టీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకోగా, ప్రమాదవశాత్తు మరణించడంతో డబ్బులు మంజూరయ్యాయి. సర్పంచ్ రాజనర్సు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రావు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి కింద
రూ. 3.50 కోట్ల ఆర్థిక సహాయం
● పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన వారికి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పించామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఓదెలకు చెందిన కొమురయ్యకు 16 వేలు, పెద్దపల్లి శాంతినగర్‌కు చెందిన పి.అనుదీప్‌కు 12 వేలు, పెద్దపల్లికి చెందిన ఎ. అంజలికి 15 వేలు, జూలపల్లికి చెందిన జి. అంజమ్మకు 23,500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని వ్యాధులకు చికిత్స చేయించుకునేందుకు సీఎం సహాయ నిధి కింద ఇప్పటి వరకు చాలా మందికి ఆర్థిక సహాయం ఇప్పించామన్నారు. దీనికి సంబంధించి కార్యాలయంలో ఇద్దరు అసిస్టెంట్లు దరఖాస్తులు తీసుకుని సీఎం క్యాంపు కార్యాలయానికి పంపిస్తూ ఉంటారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎల్‌ఓసీలు ఇప్పించామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు సందనవేన రాజేందర్, కీర్తి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

గొల్లకుర్మల సంక్షేమ సంఘం
జిల్లా అధ్యక్షుడిగా కనుకరాజు యాదవ్



పెద్దపల్లి టౌన్: గొల్ల కుర్మల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎలుక కనుకరాజు యాదవ్ నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. కాగా తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు.

యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

పెద్దపల్లి కల్చరల్: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో సోమవారం జరిగే ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తాని పర్తి తిరుపతిరావు పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి టీటీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వజనుల ఐక్యత, జాతీయ సమైక్యత చాటాలనే ఉద్దేశంతో పోలీస్‌శాఖ వారు 20 వేల జాతీయ పతాకాలతో మహార్యాలీకి పూనుకోవడం అభినందనీయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేందుకు దేశ ఐక్యతకు, సమగ్రతకు జాతీయ సమైక్యత ఎంతగానో దోహదపడుతాయన్నారు. సమావేశంలో ఆకరి రాజేశం, పిట్ట బాస్కర్, సల్వాజి తిరుమల్‌రావు, తిర్రి అభినవ్‌గౌడ్, పడాల సాయిలక్ష్మన్, బొడ్డుపల్లి చైతన్య, బొంకూరి మధు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

పేదరిక నిర్మూలన పథకాలపై అవగాహన కల్పించాలి


ర్యాలీలో పాల్గొన్న కమిషనర్


సమావేశానికి హాజరైన మహిళలు

కోల్‌సిటీ: పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్, జిల్లా మెప్మా పీడీ జాన్ శామ్‌సన్ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శనివారం కార్పొరేషన్ సీఆర్‌సీ భవనంలో స్వశక్తి మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 12 మొదటి రోజు దీన్‌దయాల్ అంత్యోదయ యోజన జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ రోజు ఆదివారం కొత్త సంఘాల ఏర్పాటు, మూడవ రోజు సోమవారం స్వయం సహాయక సంఘాలకు నైపుణ్యత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. నవ భారత నిర్మాణం కోసం అందరం పాటు పడుదామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్వశక్తి సంఘాల మహిళలు నిర్వహించిన ర్యాలీని కమిషనర్ జాన్‌శామ్‌సన్ ప్రారంభించారు.

జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్‌లో భాగంగా చేపడుతున్న వివిధ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు, నిరాశ్రయులకు ఆశ్రయం, వీధి వ్యాపారుల సంక్షేమం, స్వయం ఉపాధి పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో డీఈ మాధవి, మెప్మా జిల్లా కోఆర్డినేటర్ రజని, పట్టణ కోఆర్డినేటర్ అనిత, శానిటరీ సూపర్‌వైజర్ కిశోర్‌కుమార్, సూపరింటెండెంట్ రాజమౌళి, సీఓలు, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లు రాజమణి, కుసుమ కుమారి పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన నగరంగా రామగుండం..

నగరాన్ని బహిరంగ మల విసర్జన రహిత నగరంగా ప్రకటిస్తూ కమిషనర్ జాన్‌శామ్‌సన్ శనివారం ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై ఆక్షేపణలు, అభ్యంతరాలు, సూచనలు చేయాలనుకునే వారు ఈ నెల 28లోపు రాతపూర్వకంగా తెలుపాలని, వాటిని పరిశీలించిన తరువాత శాశ్వత బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

స్వశక్తి మహిళా సంఘాల తీర్మానం

రామగుండం నగరాన్ని బహిరంగ మల విసర్జన రహిత నగరంగా గుర్తిస్తూ స్వశక్తి మహిళా సంఘాలు స్వశక్తి సంఘాల సభ్యులు తీర్మానం చేశారు. శనివారం సీఆర్‌సీ భవనంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ మహిళా సమాఖ్యలు, స్లమ్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు, స్వశక్తి మహిళలు ఈ మేరకు తీర్మానం చేశారు.

బీసీ విద్యార్థి మహాసభకు తరలిరావాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ యువత సభ్యులు

కలెక్టరేట్ : ఈ నెల 18న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే బీసీ విద్యార్థి మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు డేగ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అప్పన్నపేట లయన్స్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. అనంతరం బీసీ విద్యార్థి మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డేగ కుమార్ మాట్లాడుతూ దేశంలోని జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను నేటికి రాజకీయంగా ఎదగనివ్వడం లేదన్నారు.

బీసీలను చైతన్యపరిచే బాధ్యత ప్రతి బీసీ విద్యార్థి భుజానికి ఎత్తుకోవాలని కోరారు. రవీంద్రభారతిలో జరిగే బీసీ విద్యార్థి మహాసభకు ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ప్రొఫెసర్లు, ఇతర రాజకీయ నాయకులు, వక్తలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అప్పన్నపేటకు చెందిన పుట్ట నాగరాజును, పెద్దపల్లి బీసీ విద్యార్థి పట్టణ అధ్యక్షుడిగా మర్రిపల్లి రాజ్‌కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో కోలంపల్లి నరేష్, మెండె సతీష్, వేల్పుల సతీష్, మాడిశెట్టి నరేష్, పుట్ట హరీస్, దాడి బాలాజీ, బోయిని శ్రీకాంత్, సోనవేని అఖిల్, సాయి, మెండె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మెగా ర్యాలీని విజయవంతం చేయాలి
● డీసీపీ విజయేందర్‌రెడ్డి


పెద్దపల్లి టౌన్: పట్టణంలో సోమవారం 20 వేల జాతీయ జెండాలతో చేపట్టే మెగా ర్యాలీలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని డీసీపీ విజయేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీకి అన్ని కులసంఘాల వారు, అసోసియేషన్లు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, వర్తక సంఘాలు, మెప్మా, స్వశక్తి, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు సకాలంలో చేరుకొని కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఇందులో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, బతుకమ్మ, బోనాలు, ఒగ్గుడోలు, యక్షగాన, డప్పు కళాకారులు, జానపదాలు, గుస్సాడి తదితర ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యఅతిథుల ప్రసంగం అనంతరం 20 వేల జాతీయ పతాకాలతో కళాశాల మైదానం నుంచి అయ్యప్ప దేవాలయం, పాతకోర్టు, అమర్‌నగర్, మజీద్, జెండా చౌరస్తామీదుగా కమాన్‌నుంచి జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటుందన్నారు. ఈ ఉత్సవంలో 4వేల మంది విద్యార్థులతో త్రివర్ణపతాకం, భారతదేశపటం ఏర్పాటు ఉంటుందన్నారు.

అలాగే 20 వేల మందితో జాతీయ గీతాలాపన చేస్తారన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు ద్వారా అవార్డు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జనం హాజరై జాతీయ భావం, జాతీయ సమగ్రతను పెంపొందించి పోలీస్ శాఖకు బాసటగా నిలువాలని ఆయన కోరారు.

సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

పెద్దపల్లి టౌన్: సేంద్రియ సాగుపై రైతులు దృష్టి సారించాలి జాగృతి జిల్లా కన్వీనర్ సంగ్రామ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఐబీ అతిథిగృహంలో శనివారం సేంద్రీయ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ రానున్న కాలంలో రైతులు రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారవంతం కోల్పోవడంతోపాటు పంట ఉత్పత్తుల్లో పోషకాలు కోల్పోతాయన్నారు. అలాగే రైతులకు పెట్టుబడుల ఖర్చులు కూడా పెరుగుతాయన్నారు. సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల భూమి సాగువంతం కావడంతోపాటు నాణ్యమైన పంట దిగుబడి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో గండు కృష్ణమూర్తి, బండారి కమలాకర్, సాయికృష్ణ, సందె మొగిలి, సాయిరాం, సాయికిషోర్, స్వప్న, మద్దెల శరత్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రైతు విభాగ జిల్లా కన్వీనర్‌గా బొల్లం భూమేష్‌కు నియామకపత్రం అందజేశారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	87.00	93.00
విత్‌స్కిన్	139.00	141.00
స్కిన్‌లెస్	166.00	171.00
బోన్‌లెస్	302.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు



నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ చంద్రశేఖర్

చందుర్తి : భార్యపై పెంచుకున్న అనుమానం పచ్చని సంసారంలో చిచ్చు రేపింది. భార్యను చిత్రహింసలకు గురిచేసిన కేసులో 45 రోజుల జైలు శిక్ష అనుభవించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. చివరకు భార్యను ఈనెల 5న అంతమొందించాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు దుర్శెటి శ్రీనివాస చారిని వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో శనివారం అరెస్టు చూపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసచారికి మాన కొండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన స్వరూప(40) తో 1990లో వివాహం జరిగింది. వీరికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. వివాహం జరిగిన కొన్నేళ్ల పాటు బాగానే ఉన్న శ్రీనివాసచారి రానురాను భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. తరచూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. స్వరూప చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తోంది. ఐదు నెలల క్రితం స్వరూపను తీవ్రంగా కొట్టి వేధింపులకు గురి చేశాడు భర్త. దీనిపై అప్పట్లో స్వరూప భర్తపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అతడిపై కేసు నమోదు చేశారు. 45రోజుల పాటు జైలు జీవితం కూడా గడిపాడు. అనంతరం తిరిగి వచ్చిన శ్రీనివాసచారి భార్య దగ్గరకు వెళ్లి ఇక నుంచి బాగానే ఉంటానని, సరిగ్గా చూసుకుంటానని నమ్మబలికాడు. దీంతో భర్తను గుడ్డిగా నమ్మిన స్వరూప భర్తతో ఉండేందుకు ఒప్పుకుంది. అప్పటి నుంచి మళ్లీ జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. తనను జైలుకు పంపిస్తావా అంటూ స్వరూపపై కక్ష పెంచుకున్నాడు. అదే కోపంతో ఈనెల 5న అర్ధరాత్రి స్వరూపపై బీరు సీసాతో స్వరూప తలపై దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా స్వరూప శరీరంలోని పలు చోట్ల చితక బాది హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయాన్నే గ్రామస్థులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి అన్న ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడి కోసం గాలింపులు చేపట్టగా శనివారం ఉదయం చందుర్తి బస్టాండ్‌లో నిఘా వేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిస్టరీని ఛేదించిన కానిస్టేబుళ్లు దేవరాజు, రమేశ్, రాజయ్య, తిరుపతిలకు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. సమావేశంలో చందుర్తి సీఐ విజయకుమార్, ఏఎస్ఐ సోన పాల్గొన్నారు.

గొంతు నులిమి వృద్ధుడి హత్య

మేడిపల్లి : నాయనమ్మను తరుచూ దుర్భాషలాడుతున్నాడని వృద్ధుడిని గొంతు నులిమి హత్య చేశాడు యువకుడు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన కొంక పెద్దనర్సయ్య (65), కొంకల స్మమ్మ (70)ఇద్దరు వృద్ధులు పక్క పక్క ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. వీరు తమ ఇళ్లల్లో ఒంటరిగా నివాసం ఉంటారు. పెద్దనర్సయ్య రోజు సాయంత్రం మద్యం తాగి వచ్చి లస్మమ్మను తరుచూ తిడుతూ దుర్భాషలాడేవాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి లోనైన లస్మమ్మ శుక్రవారం రాత్రి తమ మనుమడైన కొంక శేఖర్(20)తో విషయం చెప్పింది. వెంటనే శేఖర్ వచ్చి పెద్ద నర్సయ్యతో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో శేఖర్ పెద్ద నర్సయ్యపై దాడి చేసి గొంతు నులుమడంతో నర్సయ్య మృతి చెందాడు. విషయం తెలియడంతో సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ సురేందర్, మేడిపల్లి ఏఎస్సై జమీల్ అహ్మద్ వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడి కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు కొంక పెద్ద రాజయ్య

విద్యుదాఘాతంతో రైతు మృతి

ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం వెంకటేష్(25) అనే యువరైతు శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని మానేరు పరివాహక ప్రాంతంలో వెంకటేష్ వ్యవసాయ భూమి ఉంది. మానేరు నుంచి వ్యవసాయ భూమికి నీటిని అందించేందుకు వెంకటేష్ విద్యుత్ మోటర్‌ను ఏర్పాటు చేశాడు. మోటర్ నుంచి విద్యుత్ స్తంభం వరకు విద్యుత్ వైరు అమర్చుతుండగా వైరు మధ్యలో తెగిపోయి విద్యుత్ సరఫరా కావడంతో వెంకటేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మౌనిక, కొడుకు ఉన్నారు. ఎస్ఐ చుంచు రమేష్ సంఘటన స్థలం చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకుని వృద్ధుడి మృతి

ముత్తారం: మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని లింగయ్య(90) అనే వృద్ధుడు శనివారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లింగయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రులు తిరిగినా ఫలితం లేకపోయింది. దీంతో లింగయ్య మనస్తాపానికి గురై శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కూతురు కట్ల కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో యువకుడు..

పెద్దపల్లిటౌన్: అనారోగ్యంతో యువకుడి మృతిచెందిన ఘటన శనివారం మండలంలోని రాఘవాపూర్‌లో చోటు చేసుకుంది. దూలం సన్నీ (18) కొద్ది రోజులుగా గొంతు వద్దపెద్ద కంతులు ఏర్పడ్డాయి. అయితే ఎన్ని సార్లు ఆస్పత్రిలో చూపించిన నయం కాకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురైన సన్నీ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా స్థానికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై విజయేందర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

గంగాధర : గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న మహ్మద్ షెబ్బీర్ (45) అనే యువకుడి మృతదేహాన్ని శనివారం గుర్తించారు. మద్యానికి బానిసగా మారిగా షెబ్బీర్ భార్య ఏడాదిన్నర క్రితం మరణించింది. అతిగా మద్య తాగి ఆరు మాసాల క్రితం కత్తితో గొంతు కోసుకోనుగా ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. అప్పటి నుంచి ఇంట్లో ఒంటరిగా ఉంటూ షెబ్బీర్ అతిగా మద్య సేవించడంతో ఆదరించే వారు లేకుండా పోయారు. అయితే షెబ్బీర్ తన ఇంట్లో శనివారం మృతి చెంది ఉండటాన్ని గ్రామస్థులు గుర్తించారు. అతిగా మద్యం తాగి మృతి చెందాడా లేక ఏమైనా అఘాయిత్యం చేసుకున్నాడా అనే విషయం తెలియరావడం లేదు. షెబ్బీర్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుండగా, నాలుగు రోజుల క్రితం షెబ్బీర్ మరణించివితే అతని ఇంటి పక్కనే ఉండే తోటి సోదరులు, బంధువులు గ్రహించక పోవడం పెంటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మృతుడికి కుమారుడు, కూతురు అతని బంధువుల వద్ద ఉంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడి సోదరుడు అంకూస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి..
ఆరుగురి అరెస్టు


నిందితులతో ఎస్ఐ రమేష్‌బాబు

కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్‌లో పేకాట స్థావరంపై వన్‌టౌన్ ఎస్ఐ రమేష్‌బాబు, ఏఎస్ఐ శారద దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు వారి వద్ద నుంచి రూ.13,680, 5సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న బాపూజీనగర్‌కు చెందిన కలగూరి నాగరాజు, అయోధ్యనగర్‌కు చెందిన ముల్కల విశ్వజ్ఞాన చారి, మార్కండేయకాలనీకి చెందిన మాదరబోయిన రాజమల్లు, బాపూజీనగర్‌కు చెందిన వంగ సతీష్, అన్నపూర్ణ కాలనీకి చెందిన అక్కపాక రమేష్, ఉప్పల ప్రశాంత్‌పై గేమింగ్ యాక్ట్‌ను నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

గంజాయి పట్టివేత

సుల్తానాబాద్: మండలంలోని సుగ్లాంపల్లి వద్ద పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. పరిశ్రమలకు నిలయమైన సుగ్లాంపల్లి ప్రాంతంలో రాజస్థాన్‌కు చెందిన పలువురు ఇటీవల గంజాయి విక్రయాలు సరఫరా చేస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు శనివారం పక్కా సమాచారంతో గంజాయిని పట్టుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన సర్వాన్‌రాము, రాజారాం చౌదరి, పంచిలాల్‌మొండె అనే వ్యక్తులు ఈ గంజాయిని సుగ్లాంపల్లిలో పలువురికి సరఫరా చేస్తున్నారు. గంజాయి నిల్వలతో సుగ్లాంపల్లి బస్టాండ్ వద్ద వారు ఉండగా పోలీసులను చూసి అనుమానస్పందగా వ్యవహరిస్తుండటంతో వారిని అదుపులోకి తీసుకుని సంచులు సోదా చేశారు. అందులో గంజాయి నిల్వలు వెలుగు చూశాయి. ఈ మేరకు ముగ్గురిని అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

లారీ క్యాబిన్ పై నుంచి పడి డ్రైవర్ మృతి


ప్రమాదంలో మృతి చెందిన రమేష్

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్ వద్ద ఉన్న గ్లోబల్ కోల్ వాషరీస్‌లో శనివారం తెల్లవారుజామున లారీ క్యాబిన్ మీద నుంచి పడి డ్రైవర్ కూన రమేష్ (27) మృతి చెందాడు. ఓసీపీ-3 ప్రాజెక్టు నుంచి గ్లోబల్ కోల్ వాషరీస్‌కు బొగ్గును తీసుకువస్తున్న లారీ(ఏపీ01వై 3864) డ్రైవర్ బొగ్గు అన్ లోడ్ కోసం కోల్‌వాషరీస్‌కు లారీని తీసుకువచ్చాడు. అన్‌లోడింగ్ కోసం చాలా లారీలు ఉండడంతో పడుకోవడానికి లారీ డ్రైవర్ రమేష్ క్యాబిన్‌పైన పడుకున్నాడు. అంతలోనే వర్షం పడుతుండడంతో నిద్రమత్తులో క్యాబిన్ నుంచి దిగుతుండగా కాలుజారి అదుపు తప్పి కింద పడడంతో రమేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడే ఉన్న తోటి డ్రైవర్లు గమనించి డ్రైవర్ రమేష్‌ను హుటాహుటిన 108 ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రమేష్‌కు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. మృతదేహం వద్ద భార్య ప్రత్యూష రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. రమేష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని టుటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హుజూరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు

● పలువురి వ్యాపారులను అదుపులోకి తీస్తున్న పోలీసులు


ఆయిల్ మిల్లులో శాంపిల్స్ సేకరిస్తున్న అధికారులు

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ఇన్‌స్పెక్టర్లు మెరుపు దాడులు నిర్వహించారు. పట్టణంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో పలు హోటళ్లు, కిరాణం షాపులు, ఏజెన్సీలు, దాబాలపై దాడులు నిర్వహించారు. మొదట మండల పరిధిలోని దమ్మక్కపేట గ్రామ శివారులో వరలక్ష్మి ఇండస్ట్రీస్‌పై దాడులు నిర్వహించి సుమారు రూ.1.5లక్షల విలువ గల 2100 లీటర్ల నకిలీ వంట నూనెను గుర్తించి శాంపిల్స్ సేకరించారు. అనంతరం ఆయిల్‌ను పారబోశారు. పట్టణంలోని కాకతీయ కాలనీల్లో గల కృష్ణ ఏజెన్సీపై దాడి చేసి 60కిలోల టీ పొడి, పొగాకు సంబంధించిన ఉత్పత్తులను గుర్తించారు. ఏజెన్సీ నిర్వాహకుడు బొల్లి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే కరీంనగర్ రోడ్‌లో గల రాఘవేంద్ర ఉడిపి హోటల్‌పై దాడి చేసి 60కిలోల నకిలీ టీ పొడిని గుర్తించి శాంపిల్స్ సేకరించారు. హోటల్ నిర్వాహకుడు రాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టణంలోని హైస్కూల్ మైదానం సమీపంలోని ఓ కిరాణంకు చేరుకొని నిషేధిత పొగాకు ఉత్పత్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని తెలిపారు. కరీంనగర్ రోడ్‌లో గల బృందావన్ దాబాపై దాడి చేయగా కుల్లిన చికెన్‌ను వాడుతున్నట్లు ఫుడ్ఇన్‌స్పెక్టర్ గుర్తించి అప్పటికప్పుడు దాబాను సీజ్ చేశారు. జమ్మికుంట రోడ్‌లో నిలక్ష్మి ఇండస్ట్రీస్‌లో తినుబండారాలు తయారు చేసే కేంద్రంలో నూనెను, వాటికి వాడే రంగులను పరిశీలించి కల్తీవిగా గుర్తించారు. వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల గ్రీన్‌బావర్చి బిర్యానీ సెంటర్లో చికెన్ బిర్యానీని ఫుడ్ఇన్‌స్పెక్టర్ పరిశీలించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా కల్తీ, నకిలీ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 100కు కాల్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే స్పందిస్తామన్నారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ఎర్రల కిరణ్, నాగరాజు, సంతోష్, ఫుడ్ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ, సిబ్బంది తదితరులున్నారు.

కేటీఆర్ కనుసన్నల్లో నేరెళ్ల ఘటన విచారణ

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కేటీఆర్ కనుసన్నల్లోనే నేరెళ్ల ఘటనపై విచారణ సాగుతోందని, ఆయన పరామర్శకు వెళ్లి వచ్చాకే సీసీఎస్ ఎస్పైపై వేటువేశారని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా అని మాట్లాడవద్దంటూ కేటీఆర్ ఆనడం విడ్డూరంగా ఉందని, ఒకే నంబర్‌లో ఆరు లారీలు ఓవర్ లోడ్‌తో ఎన్నో ఏళ్లుగా తిరగడాన్ని ఏమంటారో చెప్పాలన్నారు. ఇసుక కాంట్రాక్టర్లు ఎవరో చెప్పాలని కేసీఆర్ కుటుంబసభ్యుల భాగస్వామ్యం ఉందో, లేదో చెప్పాలన్నారు. ఇప్పుడు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు దాడులు చేస్తున్నారంటే, ఇన్నాళ్లు ఎందుకు పట్టించు కోలేదో ప్ర భుత్వమే స్పష్టం చేయాలన్నారు. నేరెళ్లలో గాయపడిన దళితులను పరామర్శించేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటనకు వస్తే ప్ర భుత్వం అడ్డుకోవడంతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెను అవమానపరిచే విధంగా మాట్లాడటం పూర్తిగా ఆయన రాచరిక పోకడలను తలపిస్తోంద న్నారు. దళితులు అంటే కేసీఆర్‌కు చులకనభావం ఉందని, అందుకే ఆయన హేళన చేసే విధంగా మాట్లాడుతున్నారని దీనిపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు లేఖ రాస్తానని పేర్కొన్నారు. నేరెళ్లలో ఘటనలో సీసీఎస్ ఎస్సై రవీందర్‌పై వేటు వేశారని, ఆయన ఏ పోలీస్ స్టేషన్‌కు ఇన్‌చార్జి కాదని, జిల్లెల్ల గ్రామం తంగెళ్లపల్లి పీఎస్ పరిధిలోకి వస్తుందన్నారు. సీసీఎస్ క్రైమ్ కంట్రోల్ ఎస్పీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని, అక్కడికి రవీందర్ వెళ్లాలంటే ఎస్పీ మానిటరింగ్ చేస్తేనే అది జరిగిందన్నారు. సామాజిక తెలంగాణ ఉద్యమంలో భాగంగా కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించ డం సరికాదన్నారు. అంబేద్కర్ మార్గదర్శకాలు దేశ వ్యాప్తంగా అమలు జరుగుతుంటే, రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు.

ఈసమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గయ్య కొలుగూరి దామోదర్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, రియాజ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

సిరిసిల్లలో టెక్స్‌టైల్ హబ్ స్థాపించాలి

- సిరిసిల్ల ప్రజలకు 16న చీకటి దినం
- డీసీసీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్షలు
- డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్అర్బన్/సిరిసిల్ల: సీఎం కేసీఆర్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్‌లు గతంలో అనేక మార్లు ప్రకటించినట్లు సిరిసిల్లలో టెక్స్‌టైల్ హబ్ స్థాపించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 40 శాతం పారిశ్రామికులు, మరమగ్గాల వారు, చేనేత పారిశ్రామిక ఉనికి కలిగిన సిరిసిల్ల ప్రాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత, దాదాపు నూటికి 70 నుంచి 80శాతం వరకు మొత్తం తెలంగాణ ప్రాంతంలో సిరిసిల్లలోనే కేంద్రీకృతమై ఉందని అన్నారు. ఇక్కడ టెక్స్‌టైల్ హబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సిరిసిల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేయకుండా వరంగల్‌లో ఈనెల16న సీఎంమెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నందున, 16 సిరిసిల్ల ప్రజలు చీకటి దినంగా భావించాలని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోనట్లయితే తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. జిల్లా కాంగ్రెస్‌పక్షాన 16న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సామూహిక నిరసన దీక్ష చేపట్టడానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పక్షాన పిలుపునిచ్చారు.ప్రభుత్వం స్పందించి చేనేత రంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం

- ఉద్యమకారులను అణచివేస్తున్న ప్రభుత్వం
- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం


సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల కాంతం

సుభాష్‌నగర్: కేసీఆర్ కుటుంబంలోని నలుగురికి కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలపై ఓ వైపు దాడులు చేస్తూ ఉద్యమకారులను అరెస్టు చేస్తూ మరోవైపు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని దళితులు అణగారిన వర్గాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.పోచంపాడ్ ప్రాజెక్టుకు రంగుపూసి సభలు నిర్వహించి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. పోచంపాడ్ నాటి ప్రధాని నెహ్రూ ప్రారంభించారని ఆనాటి నుంచి ఈ రోజు వరకు ఆ ప్రాజెక్టు నుంచి 5 లక్షల ఎకరాలకు నీళ్లు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభాపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి సూచించినట్లుగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తారని ప్రజలు ఓటు వేసినట్లు తెలిపారు. కానీ ఆపరిస్థితి కనిపించక నిరుద్యోగ యువత రోడ్లపై అడుక్కునే పరిస్థితి ఉందన్నారు. నేరెళ్ల ఘటన మర్చిపోవడానికే పోచంపాడ్‌లో బహిరంగ సభను నిర్వహించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగులు, యువత, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. రాజకీయ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరాం యాత్రకు అనుమతి ఇచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్రూంలు ఏవని ప్రశ్నించారు. సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటానికి సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 16న హైదరాబాద్‌లో ప్రజా సంఘాల జేఏసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక లారీల ప్రమాదంలో 48 మంది చనిపోయిన విషయం అకారణంగా 8 మంది అరెస్టు, మంథని మధు మరణం, ధర్మారం దళితదంపతుల పట్ల పోలీసుల తీరు వంటి అంశాలను చర్చిస్తామని తెలిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి మహేశ్, ఉపాధ్యక్షుడు కుక్క మల్లయ్య, జేడీ రమేశ్, సంజీవ్, రాకేష్, రుద్రభట్ల తిలక్‌రాజ్, పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

- రెనె హాస్పిటల్ లోగో ఆవిష్కరణలో సీపీ కమలాసన్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ కమలాసన్ రెడ్డి


ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: సామాన్యులకి అందుబాటులో అసమాన వైద్యం అనేనినాదంతో వైద్య సేవలందించడానికి ముందుకు వచ్చిన రెనె హాస్పిటల్ ఆదిశగా ఉత్తమ ఫలితాలు సాధించాలని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నూతన భవనంలో ఆదివారం ప్రారంభించనున్న రెనె హాస్పిటల్ లోగోను ముఖ్య అతిథిగా హాజరైన కమలాసన్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ శశాంకతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్, సేఫ్, హెల్తీ సిటీగా కరీంనగర్ రూపుదిద్దుకోవాలని, దీనికి అందరు తోడ్పాటునందించాలని కోరారు. రెనె అనే పదానికి ఫ్రెంచ్‌లో పునర్జన్మ అనే అర్థం ఉన్నదని ఈ హాస్పిటల్ రోగులకు పునర్జన్మనిచ్చేదిగా వైద్యసేవలందించాలని కమిషనర్ సూచించారు. వైద్య సేవలపై అవగాహన కల్పించడం కోసం రోగుల బంధువులతో కౌన్సెలింగ్ నిర్వహించి దానిని వీడియో రికార్డు చేయడం ద్వారా గొడవలు జరగకుండా చూడవచ్చని సీపీ అన్నారు. సేఫ్ సిటీగా కరీంనగర్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా రెనె హాస్పిటల్ ఏరియాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు హాస్పిటల్ యాజమాన్యం సహకరించాలని పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కమి షనర్ శశాంక మాట్లాడుతూ రెనె హాస్పి టల్ వైద్య సేవలందించడంలో ఇతరులకు స్ఫూర్తిదాయకంగా, మార్గదర్శకంగా ఉండాలన్నారు. స్మార్ట్ సిటీగా కరీంనగర్ రూపు దాల్చడానికి హెల్త్ సిటీ కావాల్సిన అవ సరం కూడా ఉందని అందుకు వైద్యుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. రెనె హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ బంగారి స్వామి వైద్య వృత్తిలో ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటి వరకు తన అనుభవాలను, ఆధునాతన సదుపాయాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడానికి గల ఉద్దేశాన్ని, తన లక్ష్యాన్ని వివరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ రజనీ ప్రియదర్శిని, పెద్దపల్లి శివరంజన్, సీఈవో రేగులపాటి మహేశ్‌రావు, డైరెక్టర్ డాక్టర్ రమణాచారి పాల్గొని ప్రసంగించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. వినోదాల కోసం ఖర్చులు అధికం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.


మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'హెచ్ఎంఎస్ నాయకులపై కక్ష సాధింపు'

గోదావరిఖని: హెచ్ఎంఎస్ ఎదుగుదలను ఓర్వలేకనే అధికారులు, టీబీజీకేఎస్ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆరోపించారు. శనివారం మేడిపల్లి ఓసీపీ గేట్ మీటింగ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కార్మికవ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, అందుకు వారం రోజుల నుం చి నిరసన తెలుపుతున్నామన్నారు. సమావేశంలో గౌహర్‌బేగ్, రాజు, విజయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, దామోదర్, శ్రీని వాస్, వెంకటస్వామి, ఓదెలు, రఫి, రాజాపాషా పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌తోనే సమస్యల పరిష్కారం

● ప్రధాన కార్యదర్శి రియాజ్

గోదావరిఖని: హెచ్ఎంఎస్‌తోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడుతాయని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు హెచ్ఎంఎస్‌లో చేరారు. రియాజ్ అహ్మద్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం తాము చిత్తశుద్ధితో పోరాటం చేస్తుండడం వల్ల కార్మికులందరూ తమవైపు చూస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని హక్కులు సాధిస్తామని రియాజ్ హామీ ఇచ్చారు. నాయకులు కన్నం సత్యనారాయణ, విజయ్‌కుమార్, అక్బర్ అలీ, రాములు, అక్బర్‌పాషా, ఎం రవీందర్, రామకృష్ణ, మనోజ్‌కుమార్ తదితరులు యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి సత్తయ్య, వీరస్వామి, దశరథంగౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, రాజయ్య, కరుణాకర్, శరవందు, జాఫర్, సాంబయ్య పాల్గొన్నారు.





హెచ్ఎంఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న, గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

● గోదావరిఖని ఉనికే ప్రమాదంలో..

యైటింక్లయిన్‌కాలనీ: 5ఇంక్లయిన్ గని మూసివేసి ఓసీపీ చేస్తే గోదావరిఖని ఉనికే ప్రమాదంలో పడుతుందని, ఓసీపీని ఖని ప్రజలతో కలసి అడ్డుకుంటామని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియావర్క్‌షాప్, వీకేపీ గనుల్లో జరిగిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్‌ను మరోసారి గెలిపిస్తే కార్మికులకు మరిన్ని కష్టాలు తప్పవని, సెంటిమెంట్‌తో గెలిపిస్తే యాజమాన్యం పంచన చేరారని ఎద్దేవా చేశారు. వీఆర్ఎస్ ఇస్తామని కోర్టు పేరుచెప్పి తప్పించుకుంటున్నారని, కేవలం సర్క్యులర్‌ను మాత్రమే కోర్టులు తప్పుపట్టిన విషయాన్ని కార్మికులు గుర్తించాలన్నారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ ప్రైవేట్‌పరం కావడం టీబీజీకేఎస్ వైఫల్యమని రియాజ్ పేర్కొన్నారు. వేజ్‌బోర్డులో జరిగిన ఒప్పందాలను అమలు చేయించలేని టీబీజీకేఎస్‌కు జాతీయ సంఘాలను విమర్శించే అర్హతలేదన్నారు. . టీబీజీకేఎస్ ట్రేడ్ యూనియన్ లక్షణాలు లేవని, అదో రాజకీయ పార్టీ గా రియాజ్ పేర్కొన్నారు. కక్షసాధింపు చర్యలతో హెచ్ఎంఎస్‌ను భయపెట్టలేరని పేర్కొన్నారు. గేట్‌మీటింగ్‌ల్లో దశరథం, వీరస్వామి, ప్రతాప్‌రావు, గోపాల్‌రెడ్డి, మామిడి తిరుపతి, సోమయాజులు, సత్యనారాయణరెడ్డి, యాకయ్య, రాకం లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎంవీటీసీలో వసతి సౌకర్యాలను విస్మరించారు

● ఎస్‌సీఎంఎల్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని సుమారు 14వేల మంది కార్మికులు ఉన్న అతి పెద్ద ఏరియాలో గనుల శిక్షణ కేంద్రంలో(ఎంవీటీసీ) యాజమాన్యం శుభ్రత, వసతి సౌకర్యాలు విస్మరించిందని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఎస్‌సీఎంఎల్‌యూ)రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏరియాలో 14వేల మంది కార్మికులతో పాటు నిత్యం కొత్తగా చేరిన ఉద్యోగులకు ఎంవీటీసీ కేంద్రంలో ప్రతిరోజు 150మంది వరకు వివిధ క్యాటగిరి కార్మికులకు వృత్తి శిక్షణ అందిస్తారని తెలిపారు. కనీస తాగునీటి సౌకర్యం లేదన్నారు. నీటి శుద్ధి యంత్రం ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదన్నారు. టాయిలెట్స్ ఉన్నప్పటికి నీటి సౌకర్యం లేదన్నారు. శిక్షణ తరగతులకు వచ్చే ఉద్యోగులు సమీపంలోని ఎస్సార్పీ-1గని పరిసర బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్‌సీఎంఎల్‌యూ కేంద్ర ఉపాధ్యక్షుడు జనార్ధన్, యుగేందర్‌లు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి

● ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్

శ్రీరాంపూర్: 10వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన ఒప్పందానికి ఏఐటీయూసీ కృషి చేస్తోందని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కంపెనీలో రాజకీయ జోక్యం పెరగడంతో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఫలితంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, కార్మికుల పెండింగ్ సమస్యలు, వేజ్‌బోర్డులో చర్చించాల్సిన అంశాలపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. 17న సాయంత్రం నర్సయ్య భవన్‌లో ఏఐటీయూసీ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కార్యదర్శి రాంచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డీకొండ మల్లయ్య, ఫిట్ కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

జీఎం(సేఫ్టీ)బళ్లారికి ఘన స్వాగతం- సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ)గా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5గనిని సందర్శించిన బళ్లారి శ్రీనివాస్‌రావును అధికారులు, యూనియన్ల నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్కే-5గ్రూఫ్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ మధుసూదన్, గని మేనేజర్ రాజేందర్‌లు మాట్లాడుతూ ఆయన హయాంలో ఆర్కే-5గని ప్రమాదరహిత గనిగా ఉత్పత్తి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి ఓర్ఝా, సిన్హా, ఎస్‌పీ.సింగ్, దేశాయ్, సర్వే అధికారి రాధకృష్ణ, టీబీజీకేఎస్ నాయకులు నర్సింగరావు, నెల్కి మల్లేష్, పిన్నింటి మల్లారెడ్డి, నీలం సదయ్య, భీమయ్య, ఆనందం, లక్ష్మన్, సమ్మయ్య, సత్యనారాయణ, రమణారెడ్డి, రాజయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

'ఎన్నికలను కలిసికట్టుగా అడ్డుకుందాం'

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : వారసత్వ ఉద్యోగాల కల్పనతో పాటు కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చిన తరువాతే సింగరేణి యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని అప్పటిదాకా ఎన్నికలను కలిసికట్టుగా అడ్డుకుందామని సీఐటీయూ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజుగోపాల్ ఒక ప్రకటనలో కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు లేబర్ డిపార్ట్‌మెంట్, యాజమాన్యం ఎన్నికలు నిర్వహించడానికి చేసే ప్రయత్నాలను అడ్డుకోకపోతే సింగరేణి కార్మిక వర్గం క్షమించదని కూడా ఆయన అన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రస్తుతం ఉన్నది మార్చాలని, లేని పక్షంలో యూనియన్‌ల సమావేశాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ హరింపబడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్జీ-2 ఉత్తమ కార్మికులు వీరే...

యైటింక్లయిన్‌కాలనీ: ఈఏడాది డివిజన్ నుంచి ఏడుగురిని ఉత్తమ కార్మికులుగా అధికారులు ఎంపిక చేశారు. 7ఎల్ఈపీ గని నుంచి తండిపుడి దుర్గకోటి(ఫిట్టర్), పెండ్లి రాములు(టామర్), వకీల్‌పల్లె గనికి చెందిన మహమ్మద్ అధంసమి(ఎలక్ట్రిషియన్), దుద్దిడ శంకర్(ట్రామర్), ఓసీపీ-3 ప్రాజెక్టు నుండి ఎన్ సంతోష్‌రెడ్డి(ఈ పీ ఎలక్ట్రిషియన్), ఓదెల రాజయ్య(జనరల్ మజ్దూర్), సీహెచ్‌పీ నుంచి కారెంగుల నారాయణ(కన్వేయర్ ఆపరేటర్)లను యాజమాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ సింగరేణియన్‌గా ఓసీపీ-3కి చెందిన ఈపీ ఆపరేటర్ బస్వాపత్ర వెంకటేశ్వర్‌ను ఎంపిక చేశారు. కొత్తగూడెంలో జరిగే ప్రధానఉత్సవంలో సీఎండీ చేతుల మీదుగా వెంకటేశ్వర్ సన్మానం పొందనున్నారు.

ఎన్నికలపై కుంతియాతో నాయకుల చర్చలు

● త్వరలో ఉత్తమ్, గండ్ర, దుద్దిళ్లతో కీలక సమావేశం ● ఏఐటీయూసీతో పొత్తుపై తుది నిర్ణయానికి అవకాశం

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలకు సంబంధించి ఈ నెల 14న జరగనున్న కీలక సమావేశం సందర్భంగా శనివారం రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి రామచంద్ర కుంతియాతో సింగరేణి నాయకులు భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికలపై చర్చించారు. త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులతో కీలక సమావేశం జరగనుంది. ఏఐటీయూసీతో యూనియన్ ఎన్నికల్లో పొత్తుపై కూడా తుది నిర్ణయం తీసుకుంటామని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలపై సమగ్రంగా కుంతియాతో, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చలు జరిగాయని, సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల పొత్తు కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారని జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. బొగ్గు గని కార్మికులకు సంబంధించిన ప్రధాన సమస్యలపై కలిసి పోరాడుతామని ఆయన తెలిపారు.



కుంతియాతో జనక్‌ప్రసాద్

కార్మికుల హక్కులను కాలరాస్తున్న గుర్తింపు సంఘం

మందమర్రి రూరల్ : కార్మికుల హక్కులను కాలరాస్తూ వారికి రావాల్సిన హక్కులను గుర్తింపు సంఘం అడ్డుకుంటుందని ఏఐఈయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమ రాజుల సుదర్శన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సివిల్ డిపార్ట్‌మెంటులో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి 13 నెలలు అయినప్పటికీ కార్మికుల నుంచి నెలకు రూ. 20 సభ్యత్వ రుసుమును గుర్తింపు సంఘం వసూలు చేస్తోందని పేర్కొన్నారు. 2012లో గెలిచిన టీబీజీకేఎస్ కార్మికులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. సంస్థకు వచ్చిన లాబాలు ఎంత, వాటిలో కార్మికులకు 30 శాతం వాటా ఎప్పుడు ఇస్తారో యాజమాన్యం వెల్లడించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ చిట్టీలు, క్యాడర్‌స్కీం అమలు, నాసిరకం బూట్లపై గుర్తింపు సంఘం ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కార్యక్రమం లో ఎల్లయ్య, మనోహర్, ప్రభాకర్, లక్ష్మణ్, సర్జన్ రాయమల్లు, శంకర్, జగన్ సుదర్శన్ పాల్గొన్నారు.

'స్వచ్ఛ్‌పక్వాడను విజయవంతం చేయాలి'

శ్రీరాంపూర్: కేంద్ర ప్రభుత్వ విభాగాలైన వాటర్, శానిటేషన్ బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు సింగరేణిలో స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని కోరారు. శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జీఎం సుభాని అన్ని విభాగాల అధికారులకు స్వచ్ఛపక్వాడ కార్యక్రమ నిర్వహణపై వివరించారు. ఈ నెల 16నుంచి 31వరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా అన్ని గనులు, విభాగాల్లో మొక్కలు నాటడం, అన్ని కాలనీలు, డిస్పెన్సరీలు, పాఠశాలలు, కార్యాలయాలు శుభ్రంగా ఉంచడం నిర్వహించాలని కోరారు. స్వచ్ఛ్ పక్వాడ విజయవంతమయ్యేందుకు కార్యక్రమ వివరాలతో ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్ల ద్వారా తెలియజేస్తాన్నారు. ఈ కార్యక్రమంపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, పోస్టర్ల తయారీలో పోటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని కాలనీల్లో పాఠశాల విద్యార్థులు, కాలనీ వాసులు, ఉద్యోగులు, సేవ కార్యకర్తలతో ర్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీల్లో నివసించే గృహిణిలకు వంటిల్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం, అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛపక్వాడను అమలుపర్చి విజయవంతం చేసిన ఏరియాలకు ప్రథమ, ద్వితీయ షీల్డ్‌లు ప్రదానం చేస్తామన్నారు.




జీఎం సుభాని

న్యాయం అడిగితే శిక్షిస్తారా.?

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యాన్ని న్యాయం అడిగిన కార్మిక సంఘాల నాయకులను శిక్షించడం ఎంత వరకు సమంజసమని హెచ్ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ప్రశ్నించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలిచిన ఆర్జీ-1, 2 ఏరియాల్లో తామే గుర్తింపు సంఘమని సీఎల్‌సీ ధ్రువీకరించిందని గుర్తు చేశారు. నిబంధనలకు విర్ధుంగా తమ నాయకుడు రియాజ్ అహ్మద్‌పై రౌడీషీట్ దాఖలు చేయడం, ఇతర నాయకులను అక్రమంగా బదిలీ చేయడం, చార్జిషీట్ ఇవ్వడం సరికాదన్నారు. అక్రమ బదిలీలు, చార్జిషీట్లు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు కొలిపాక వీరస్వామి, దశరథం గౌడ్, కే శ్రీనివాస్, ఎస్ నర్సయ్య, రాజయ్య, సాగర్, నర్సింహ, డేవిడ్, లక్ష్మయ్య, ఎస్‌కే చంద్, మధు, సాంబయ్య పాల్గొన్నారు.

'క్రీడాకారులపై యాజమాన్యం చిన్నచూపు'

శ్రీరాంపూర్: సింగరేణి క్రీడాకారులను యాజమాన్యం చిన్న చూపు చూస్తోందని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీ సైదా పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలోని డబ్ల్యూపీఎస్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు, బూట్లు, బ్యాట్లు తదితర క్రీడా పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కంపెనీలో పని చేస్తున్న క్రీడాకారులైన కార్మికులకు పోటీలు నిర్వహించి డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారిలో నైపుణ్యత గల క్రీడాకారులను ఎంపిక చేసి కంపెనీ, కోలిండియా స్థాయి పోటీలకు పంపేవారన్నారు. క్రీడాకారుల సౌకర్యాలు చూసేందుకు ప్రతి డివిజన్‌కు స్పోర్ట్స్ సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ క్రీడాకారులను పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో రాజమౌళి, మురళీ, నర్సయ్య, సదానందం, వెంకటయ్య, కొమురయ్య, అశోక్, మల్లయ్య, వీరమల్లు, మోహన్‌రెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



మరణించినా..చిరంజీవిగా...

● అవయవదానంతో ప్రాణదానం ● బాధితులకు అండగా 'జీవన్‌దాన్' ● నేడు జాతీయ అవయవదాన దినోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ: మీరు మరణించినా నేత్రదానంతో మీ కళ్లు ఈ లోకాన్ని చూడగలవు. మరణించిన అనంతరం అవయవాలను దానం చేస్తే మరెందరికో జీవితాన్ని ప్రసాదించవచ్చు. అవయవాల కొరతతో ప్రాణాలు విడుస్తున్న వారుండగా మరోవైపు మరణించిన వారి అవయవాలు దేనికి అక్కరకు రాకుండా మట్టిలో కలిసిపోవడమో లేదా చితిలో బూడిదై పోవడమో జరుగుతోంది.

ఏయే అవయవాలు, ఎవరు దానం చేయవచ్చు

● మరణించిన వ్యక్తి అవయవాలను నిర్ణీత సమయంలో సేకరించి అవసరమైన వారికి అమర్చవచ్చు.

● రోడ్డు ప్రమాదాల్లో గాయపడి లేదా అనారోగ్యంతో మరణం తప్పని బ్రెయిన్‌డెడ్ స్థితిలో వారి అవయవాలను దానం చేయవచ్చు.

● ఒక వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలు 18 మందికి ఉపయోగపడతాయి.

● ఒక వ్యక్తి నేత్రాలు ఇద్దరికి, మూత్రపిండాలు ఇద్దరికి, కాలేయం ముగ్గురికి, ఊపిరితిత్తులు, పాంక్రియాస్ గాల్ బ్లాడర్, యురినరీ బ్లాడర్‌లు ఒకరికి అమర్చవచ్చు. గుండె కవాటాలు, నరాలు, బొక్కలు అవసరమైన వారికి అమర్చవచ్చు. గుండె సేకరించిన మూడు గంటల్లోపే అమర్చాలి. జీవించి ఉన్న వ్యక్తుల రక్తం, ఒక కిడ్నీ, కాలేయంలో 1/4 భాగం దానం చేయవచ్చు.

● ప్రమాదం జరిగిపుడు ఘటనా స్థలిలోనే మరణించిన వ్యక్తి కళ్ళు మాత్రమే ఉపయోగపడతాయి.

● ఎయిడ్స్, హెపటైటిస్, క్యాన్సర్ వ్యాధులతో ఉన్నవారు, ఆత్మహత్య చేసుకున్న వారి అవయవాలు పనికిరావు.

● మన దేశంలో అవగాహన తక్కువ

ప్రాశ్చాత్య దేశాలతో పోల్చితే అవయవదానంపై మన దేశంలో అవగాహన చాలా తక్కువ. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు చొప్పున ఏదో ఒక అవయవాన్ని కోల్పోతున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 3,823 మంది వివిధ అవయవాల కోసం జీవన్‌దాన్ సంస్థలో తమ పేర్లను నమోదు చేసుకోగా 375మంది అవయవాలను మాత్రమే దానం చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 2,033 మందికి కిడ్నీ అవసరం ఉండగా 633 కిడ్నీలు మాత్రమే సేకరణ జరిగింది. 1,726 మంది కాలేయం కోసం దరఖాస్తు చేయగా 359 కాలేయాల సేకరణ జరిగింది. ఆస్ట్రియా, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలు బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు సేకరించేలా చట్టాలు చేశాయి. సాంప్రదాయాలు, నమ్మకాలతో మన దేశంలో అవయవదానం చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ప్రభుత్వాలు కూడా దీనిపై దృష్టి సారించడం లేదు. మోహన్ ఫౌండేషన్ తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తోంది. జిల్లాకు చెందిన సదాశయ ఫౌండేషన్ ఏడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా అవయవదానంపై విశేష కృషి చేస్తోంది.






◄ నేత్రలను సేకరిస్తున్న శ్రవణ్‌కుమార్ దంపతులు, బోయినపల్లి వెంకటరామావు చేతుల మీదుగా శ్రవణ్‌కుమార్‌కు సన్మానం (ఫైల్)

● అవయవాలు అవసరమైన వారు నమోదు చేసుకోవచ్చు


అవయవాలు అవసరమైన వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్న వారికి సీరియల్ నంబర్ల ద్వారా అవయవాలను అందజేసేలా జీవన్‌దాన్ సంస్థ పనిచేస్తోంది. రాష్ట్రంలో నిమ్స్, ఉస్మానియా ప్రభుత్వాసుపత్రులతోపాటు మరో 23 కార్పొరేట్ హాస్పిటల్స్ జీవన్‌దాన్ సంస్థకు అనుసంధానంగా పనిచేస్తున్నాయి. మోహన్ ఫౌండేషన్.ఆర్గ్‌లో సైతం పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌ల ద్వారా మరణానంతరం తమ అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చే వారు కుటుంబ సభ్యుల అనుమతితో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. జీవన్‌దాన్ ఫోన్: 040- 23489494, 8885060092, మోహన్ ఫౌండేషన్ హెల్ప్‌లైన్: 18001037100 ఫోన్: 040-66369369, సదాశయ ఫౌండేషన్ ఫోన్: 9948609591(శ్రవణ్‌కుమార్)



● సింగరేణి సహకారం

సింగరేణి కార్మికుడైన శ్రవణ్‌కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం పూర్తి సహాయసహకారాలను అందిస్తోంది. 2014లో అప్పటి సీఎండీ సుధీర్ఘభట్టాచార్య సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో ప్రచారం చేసేందుకు అధికారికంగా ఉత్వర్వులను విడుదల చేశారు.

సింగరేణి గనులు, కళాశాలలు, పాఠశాలలో 300కుపైగా అవగాహన సదస్సులను నిర్వహించింది. ఫౌండేషన్ ద్వారా 20వేల మంది మరణానంతరం తమ నేత్రాలు, అవయవాలను దానం చేయడానికి అంగీకార పత్రాలను అందజేశారు. బ్రెయిన్‌డెడ్ అయిన 13 మంది కుటుంబ సభ్యులను ఒప్పించి వారి అవయవాలను సేకరించడం ద్వారా మరో 13మందికి జీవితాన్ని ప్రసాదించగల్గింది. ఇవేగాక మరణించిన 110 మంది నుంచి నేత్రాలను సేకరించారు. వైద్యశాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడేలా 12 మంది శరీరాలను ఆ యా ప్రాంతాల్లోని మెడికల్ కళాశాలకు అప్పగించారు.



● చిరంజీవులుగా నిలిచిన వారు...

మరణానంతరం అవయవదానం ద్వారా ఇతరులకు జీవితాలను ప్రసాదించి చిరంజీవులుగా నిలిచిన వారున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆరేళ్ల కాలంలో సదాశయ ఫౌండేషన్ ద్వారా బ్రెయిన్‌డెడ్ అయిన 13మంది నుంచి అవయవాలను సేకరించారు. మరణించినా చిరంజీవులుగా నిలిచిన వారిలో కొందరు....

● మూలసాలకు చెందిన శీలారపు పద్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్‌డెడ్ కాగా వారి కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేశారు.

● కాలనీకి చెందిన ప్రశాంత్‌రెడ్డి అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ కాగా అతని అవయవాలను కుటుంబీకులు దానం చేశారు.

● హుస్నాబాద్ తోటపల్లికి చెందిన పోచబోయిన కొంరయ్య అనారోగ్యంతో బ్రెయిన్‌డెడ్ కాగా సదాశయ ఫౌండేషన్ చొరవతో కొంరయ్య కుటుంబీకులు అవయవాలను దానం చేశారు.

● గోదావరిఖనికి చెందిన చిందం కళ్యాణి బ్రెయిన్‌డెడ్ స్థితిలో ఆమె కుటుంబీకులు అవయవదానం చేశారు.

● అవయవదానంపై సింగరేణి కార్మికుడి విస్తృత ప్రచారం

కాలనీ కేంద్రంగా సింగరేణి కార్మికుడు స్థాపించిన సేవాసంస్థ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో సమాజ స్థాపనకు విశేష కృషి చేస్తోంది 'సదాశయ ఫౌండేషన్'. కాలనీలో ప్రారంభమైన ఈ సామాజిక సేవాసంస్థ రాష్ట్రస్థాయిలో విస్తృతస్థాయి ప్రచారం చేస్తూ నేత్ర, అవయవ, దేహదానాలపై చైతన్యం తీసుకు వస్తోంది. ఓసీపీ-1లో ఫిట్టర్‌గా పనిచేసే తిరుకోవళ్ళూర్ శ్రవణ్‌కుమార్ 2010 అక్టోబర్2 సంస్థను స్థాపించారు. శ్రవణ్‌కుమార్ తమ్ముడు అశోక్ మరణించాక ఆయన చివరి కోరికగా అశోక్ నేత్రాలను, దేహన్ని దానం చేశారు. తమ్ముడి స్ఫూర్తితో శ్రవణ్‌కుమార్ తోటి ఉద్యోగులతో కలిసి సదాశయ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. నాటి నుంచి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాతో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో సైతం సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. శరీరదాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రమంతటా పర్యటిస్తూ పలు సదస్సులు నిర్వహిస్తూ ప్రజలలో అవయవ దానంపై చైతన్యం తీసుకువస్తున్నారు. శ్రవణ్‌కుమార్‌ను ఎన్నో అవార్డులు, సన్మానాలు వరించాయి.

ప్రజల్లో చైతన్యం పెరగాలి: శ్రవణ్‌కుమార్, అధ్యక్షులు, సదాశయ ఫౌండేషన్



కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు వంటి అవయవాలు సరైన సమయానికి దొరకక అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తే ఈ మరణాలను అరికట్టవచ్చు. ప్రభుత్వం కూడా ఈ దిశగా ప్రచారం చేయడం, అవయవదానానికి అంగీకారం తెలిపేవారిని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

అవయవ కొరతతో ఏఒక్కరు మరణించవద్దనే లక్షంతో...

సీహెచ్ లింగమూర్తి(ప్రధాన కార్యదర్శి- సదాశయ ఫౌండేషన్)



అవయవం లభించక ఏ ఒక్కరు మరణించ కూడదనే లక్ష్యంతో సదాశయ ఫౌండేషన్ పనిచేస్తోంది. ఇప్పుడిప్పుడే ప్రజల్లో చైతన్యం వస్తోంది. మా సంస్థ ద్వారా 20 వేల మందికి నేత్రాలు, ఇతర అవయవాలను మరణానంతరం దానం చేయడానికి అంగీకారం తెలిపారు.

బతుకునిస్తున్న 'బతుకమ్మ'

● గర్శకుర్తిలో 12 వేల చీరల ఉత్పత్తి ● నేతన్నల్లో వెల్లివిరుస్తున్న ఆనందం



గర్శకుర్తిలో పవర్ లూమ్స్‌పై ఉత్పత్తి చేస్తున్న బతుకమ్మ చీరలు

గంగాధర: గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని నేతన్నలకు ప్రభుత్వం తయారు చేయిస్తున్న బతుకమ్మ చీరలు బతుకుదెరువును కల్పిస్తున్నాయి. గర్శకుర్తి గ్రామంలో చేనేత, పవర్ లూమ్స్ ఉన్నాయి. వస్త్ర పరిశ్రమపై 80 శాతం కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలనే దృష్టితో 85 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేత, పవర్స్ లూమ్స్ యజమానులకు అర్డర్స్‌ను ఇచ్చింది. ఈ మేరకు చేనేత, పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమపై ఆధార పడి జీవించే కుటుంబాలు అధికంగా ఉన్నగర్శకుర్తి గ్రామంలో చీరల తయారీకి అర్డర్స్ అందాయి. గర్శకుర్తి గ్రామంలో వంద పవర్ లూమ్స్‌పై 12 వేల చీరలను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వ పరంగా అర్డర్ ఇవ్వగా, నేత కార్మిక కుటుంబాలు చేతి నిండ పని దొరికింది. ప్రభుత్వ పాలిష్టర్ చీరలకు మాత్రమే అర్డర్ ఇవ్వడంతో కాటన్ గోచి చీరలు ఎక్కువ ఉత్పత్తి చేసే గర్శకుర్తి గ్రామంలో పాలిష్టర్ చీరలు తయారు చేసే యజమానులు, ఆసాములకే బతుకమ్మ చీరల ఆర్డర్ దక్కింది. దీంతో 50 నుంచి 60 మంది ఆసాములు బతుకమ్మ చీరల (ఉత్పత్తి) తయారీలో నిమగ్నం అయ్యారు. సుమారు వంద పవర్స్ లూమ్స్‌పై 12 వేల చీరలను దసరా నాటికి తయారు చేసే లక్ష్యంతో నేతన్నలు పనిపై దృష్టి సారించారు. మండలంలోని ఉప్పరమల్యాల, రంగారావుపల్లి, గట్టుభూత్కూర్, కాసారం, గంగాధర గ్రామాల్లోనూ పవర్ లూమ్స్ ఉన్నా కాటన్ గోచి చీరలు ఉత్పత్తి చేయడానికే అక్కడి నేతన్న మొగ్గు చూపడంతో ఆయా గ్రామాల నేతన్నలకు బతుకమ్మ చీరల తయారీకి అర్డర్ దక్కకుండా పోయింది.





చేతి నిండా పని దొరికింది: గడ్డం నారాయణ, నేత కార్మికుడు, గర్శకుర్తి



ప్రభుత్వం బతుకమ్మ చీరల తయారీకి ఇచ్చిన ఆర్డర్‌తో చేతి నిండా పని దొరికింది. కాటన్ గోచి చీరల బీముల కోసం వెతికే పని లేకుండా పోయింది. ప్రభుత్వం కరెంట్ కోతలు లేకుండా చేయగా, ప్రస్తుతం బతుకమ్మ చీరల ఆర్డర్‌తో చేసుకున్న వారికి చేసుకున్నంత పని ఉంది.

బతుకుదెరువుపై భరోసా కలిగింది..: మిట్టపల్లి లచ్చయ్య, ఆసామి, గర్శకుర్తి



ప్రభుత్వం తయారు చేయిస్తున్న చీరలతో బతుకుదెరువుపై నా బోటి కార్మికులకు భరోసా ఏర్పడింది. ఒకప్పుడు కరెంట్ ఉంటే బీములు లేక, బీములు ఉంటే కరెంట్ లేక సతమతం అయ్యాం. ఇప్పుడా పరిస్థితి లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవడంతోపాటు మాకు బతుకుదెరువు కల్పించడానికి బతుకమ్మ చీరలు తయారు చేయించడం ఆనందంగా ఉంది. గ్రామంలో 12 వేల బతుకమ్మ చీరలకు అర్డర్ ఇవ్వగా, 50 నుంచి 60 మంది ఆసాములం పవర్ లూమ్స్‌పై బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేస్తున్నం. ప్రభుత్వం ఏడాదిలో కనీసం 10 నెలల పాటు ఇలా పని కల్పిస్తే బాగుంటుంది.

ప్రగతి బాటలో జగన్నాథ్‌పూర్



● గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎస్పీ అనంతశర్మ ● గిరిజనుల ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక ● పాఠశాల భవన నిర్మాణంతో అభివృద్ధికి శ్రీకారం

రాయికల్: ఒకప్పుడు అన్నల ఇలాఖాగా ఉన్న ఆగ్రామంలో పోలీసుల బూట్ల చప్పుడు వింటే యువకులు, మహిళలు భయపడేవారు. అన్నల భయంతో గ్రామానికి వెళ్లడానికి అధికారులు, నాయకులు సాహసించేవారు కాదు. అలాంటి గ్రామం ఎస్పీ అనంతశర్మ చొరవతో అభివృద్ధి వైపు పయనిస్తోంది. రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆయన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారు. తండాలో చదువులేక పశువుల కాపర్లుగా మారిన పిల్లల్లో పాఠశాలకు వెళ్లి చదువుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న జగన్నాథ్‌పూర్ గ్రామంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

రాయికల్ మండలంలోని మారుమూల గ్రామమైన జగన్నాథ్‌పూర్‌లో సమగ్రకుటుంబ సర్వే ప్రకారం 289 కుటుంబాలు, 900 జనాభా ఉంది. గ్రామాన్ని అనుకొని ఉన్న నాయకపుగూడెం తండాలో 30కుటుంబాలు నివసిస్తున్నాయి. ఏటా దీపావళి నాడు అక్కడ దండారీ ఉత్సవాలు నిర్వహిస్తారు. అప్పుడు మాత్రమే అక్కడ పండగ వాతావరణం కనిపిస్తుంది. మిగతా రోజుల్లో అందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. అటవీ ఉత్పత్తులను సేకరించి జీవనం సాగిస్తారు.



హైదరాబాద్‌లో గిరిజనులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళా సదస్సు నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. గ్రామంలోని సమస్యలను ఎస్పీకి వివరించడంతో దత్తత తీసుకుంటానని అక్కడే ప్రకటించారు.

పాఠశాల భవన నిర్మాణంతో అభివృద్ధికి శ్రీకారం

జగన్నాథ్‌పూర్ గ్రామంలోని నాయకపుగూడానికి చెందిన 24మంది చిన్నారులు తండానుంచి 2కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు వెళ్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్పీ సుమారు రూ.2లక్షల వ్యయంతో భవన నిర్మాణానికి జూన్8న భూమిపూజ చేశారు. పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో క్రీడా సామగ్రి, టీవీ, కంప్యూటర్, ప్రొజెక్టర్ వంటివి సమకూర్చారు. గిరిజనులను రాష్ట్రరాజధాని హైదరాబాద్ సందర్శనకు తీసుకెళ్లారు. అక్కడ చారిత్రాత్మక ప్రదేశాలను చూపించారు. గిరిజన మహిళలకు ఉపాధి కల్పించేందుకు జూట్(జనపనార)బ్యాగుల తయారీపై శిక్షణ ఇస్తున్నారు. మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి తండాల్లోనే తయారీ, మార్కెటింగ్ సౌకర్యానికి ప్రణాళికలు రూపొందించారు. గ్రామం నుంచి నాయకపుగూడానికి రోడ్డు సరిగా లేకపోవడం తో గూడానికి 108 వాహనం వచ్చే పరిస్థితి లేదు. స్పందించిన ఎస్పీ దాతల సహకారంతో రెండు కిలోమీటర్లు తాత్కాలిక మరమ్మతు చేయించారు. త్వరలోనే సీసీరోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి, ఎస్సై శివకృష్ణ అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్నారు.



పాఠశాల భవనానికి భూమిపూజ చేస్తున్న ఎస్పీ

సమస్యలు విని స్పందించారు

సీడెంభీం సర్పంచ్, జగన్నాథ్‌పూర్



మా గ్రామంలోని సమస్యలు విని ఎస్పీగారు స్పందించారు. గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. పాఠశాల నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఎస్పీ సహకారంతో మహిళలు కుట్లు, అల్లికల్లో శిక్షణ పొందుతున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

రిటైర్ అయ్యాక కూడా గ్రామానికి సేవలు

అనంతశర్మ, ఎస్పీ, జగిత్యాల జిల్లా



విధి నిర్వహణతో పాటు సమాజ సేవ చేయాలనే తపనతో జగన్నాథ్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నాను. గ్రామంలో ఇప్పటికి పలుమార్లు పర్యటించి అభివృద్ధి పనులు చేపట్టాం. దాతల సాయంతో గ్రామంలో గిరిజనులకు మరింత సాయం అందేలా చూస్తా. పదవీవిరమణ అనంతరం కూడా గ్రామానికి సేవలందిస్తా. సమాజసేవ చేయడం ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుంది.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................


జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN SPB MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX LIVE THE MOVIE GVK 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
KK Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
KK Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
HVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall KACHIGUDA ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన **4వ వారం**



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR Inorbit Mall - మాదాపూర్ 10.20,7.25
PVR RK Complex బంజారాహిల్స్ 10.05,4.15
PVR Central Mall - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR Froum Mall - 10.00,4.10,7.15,10.20
BIG Cinemas Ameerpet - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas Shameerpet - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis Kukatpally - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis CCPL - Malkajgiri - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis Attapur - అత్తాపూర్ 6.50PM
TIVOLI Secunderabad -11.00,4.50,7.50
Cine Planet - 10.40,4.40,7.40
Miraj Cinemas - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
Asian Cine Square Uppal - 10.40,1.45,4.45,7.40
T - 11.15,2.15,9.15
INOX GVK One Mall - బంజారహిల్స్ 2.00,7.30
INOX M.P. Mall Kachiguda - కాచిగూడ 1.00,7.00
Asian GPR Multiplex Kukatpally - కూకట్‌పల్లి 1.30,10.30

Asian Cinemas Attapur - 10.50,4.40,10.25
Asian Radhika Movieplex Kapra - కాప్రా 1.45,7.40
Asian Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
HVK Multiplex L.B.Nagar - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown Miyapur - మియాపూర్ 2.45,9.30
Asian Cinemas హన్మకొండ - 1.45,4.30
Geetha Asian నిజామాబాద్ - 4.40,10.30
SI Cinemas Warangal - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ **11.30,2.30,6.30,9.30**

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి 70 - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల

సత్యలక్ష్మీ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్

శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఈ నెల 18న
బ్రహ్మాండమైన విడుదల



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఎ/సి - కూకట్‌పల్లి
వెంకటాద్రి ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
Miraj మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Asian సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
Asian జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
Asian ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Asian Radhika రాధిక ఎ/సి - కాప్రా
Asian శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
HVK Multiplex విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
Asian షా షహెన్‌షా ఎ/సి - చింతల్
Asian శ్రీదేవిమాల్ - హన్మకొండ
Geetha Asian ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
మరియు అభిమాన థియేటర్లలో

అవయవ దానంతో చీకటి జీవితాల్లో వెలుగునింపాలి

● టీటీసీ మేనేజర్ రాంమోహన్‌రావు

కళ్యాణ్‌నగర్: అవయవదానంతో చీకటి జీవితాలలో వెలుగులు నింపాలని గోదావరిఖని ఫైవింక్లయిన్ టీటీసీ మేనేజర్ రాంమోహన్ పిలుపునిచ్చారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా టీటీసీ ఆవరణలో 22మంది సింగరేణీయులు నేత్ర, అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో చూపు, అవయవాలు కోల్పోయి ఉన్నారని, మరణాంతరం మన శరీరాలు మట్టిలో కలువకుండా నేత్ర, అవయవదానం చేసి వారి జీవితానికి కొత్త వెలుగులు ప్రసాదించాలని కోరారు. శరీరదానంపై అపోహలు ఉన్న వారికి అవగాహన కల్పించడంలో సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. అవయవదానం చేయడానికి ముందుకు వచ్చిన 22మంది సింగరేణియులకు ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీసీ అధికారులు అశోక్‌రావు, రాంబాబు, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, లింగమూర్తి, శ్రీనివాస్, రాజమౌళి, ప్రభాకర్, కైలాసం పాల్గొన్నారు.

సినీమా వార్తల కొరకై
www.andhrajyothi.comను దర్శించండి

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పౌడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పౌడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్‌ఎల్‌ఎస్ ● ఎస్‌ఎల్‌ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 16 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.60 (2) ₹ 14 (3) ₹ 16 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is approximately what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM, Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P \times \left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹344.81$

$S.I = \frac{1600 \times 2 \times 10}{100} = ₹ 320$

∴ Required difference

$= 344.81 - 320 = ₹24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25 \times \frac{4}{5} = 25$ days.
Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20} + \frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5 \times \frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹ 42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹ 12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6 \times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10):

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414} \times 100\right)\%$

$= 57.48\% \approx 57\%$

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference
$= 792 - 450 = 342$

9. (5) Required ratio
$= 13 : 8$

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

$= 351$

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total
$= 351 + 108 = 459$

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distance travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km

ATQ,
Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1,4 m,

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ $S.P = 50000 \times \frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47{,}500 \times \frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375 \times \frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6} + \frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10} + \frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15} \times \frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

20

పెద్దపల్లి

ఆదివారం 13 - 8 -2017



అంగన్‌వాడీ కేంద్రంలో

కృష్ణాష్టమి వేడుకలు

అంతర్గాం: ముర్మూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని గోపాల కృష్ణుడు, సత్యభామ తదితర వేషధారణలో చిన్నారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకటి సుధాకర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొదురుపాక పవన్, అంగన్‌వాడీ టీచర్స్ పెండ్యాల విమల పాల్గొన్నారు.



కుడి ఎడమైతే

పొరపాటు లేదోయ్...

● నేడు లెఫ్ట్ హాండర్స్ డే



పెద్దపల్లి కల్చరల్: కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ ఓడిపోలేదోయ్ అన్నాడో సినీ కవి. అవును నిజమే కుడి ఎడమైతే పొరపాటు లేదంటున్నారు పలువురు ఎడమచేతి అలవాటుదారులు. చిన్నప్పుడు ఎవరైనా ఎడమచేతితో రాస్తుంటే చాలా మంది తల్లిదండ్రులు మందలిస్తుండేవారు. కానీ కుడిచేతి వాటం లాగే ఎడమచేతి వాటం ఉన్న వారు ప్రతిభా వంతులేనని చెబుతున్నారు. కుడిచేతితో రాసిన, ఎడమ చేతితో రాసిన రెండింటి మధ్య బేధం లేదని చెబుతున్నారు. కుడిచేతితో రాసే వారికంటే ఎడమచేతితో రాసే వారికి కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారి ప్రత్యేకత తెలియజేయాలనే ఉద్దేశ్యంతో 1976 ఆగస్టు 13న లెఫ్ట్‌హ్యాండర్స్ ఇంటర్నేషనల్ ఆర్గనేజేషన్‌ను స్థాపించారు. దీని ద్వారా లెఫ్ట్‌హ్యాండర్స్ డేను ఏర్పాటు చేశారు. అదే రోజున ఎడమ చేతి అలవాటుదారులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు కొన్ని దేశాల్లో వ్యాపారులను కూడా ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ లెఫ్ట్‌హ్యాండర్స్ డే బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది.

● ఎడమచేతి వాటానికి కారణం

మెదడులో రెండు భాగాలు ఉంటాయి. దేహంలోని కుడి వైపు ఉండే అవయాల కదలికలను మెదడులోని ఎడమ వైపు ఉన్న భాగం నియంత్రిస్తుంది. అలాగే ఎడమ వైపు ఉండే భాగాలను మెదడు కుడి వైపు భాగం నియంత్రిస్తుంది. అయితే మెదడులోని కుడివైపు భాగం బలంగా ఉండే వారిలో సహజంగా ఎడమ చేతివాటం అలవాటు వస్తుంది. కుడి చేతివాటమైన, ఎడమచేతి వాటమైన చాలా వరకు తల్లి జన్యువులపైననే ఆధారపడి ఉంటుంది. బరువులను పట్టుకోవడం, రాయడం, క్రీడల్లో ఎడమ చేతిని వినియోగించడం ఎక్కువగా చేస్తారు.

● తప్పని తిప్పలు

సమాజంలో కుడి చేతి వాటం ఉన్న వారే ఎక్కువగా ఉంటారు. అందువల్ల ఉపకరణాలన్ని వారికి అనుకూలంగా తయారు చేస్తారు. సంగీత పరికరాలైన గిటార్, కీబోర్డు, డ్రమ్స్, వీవోయో, కెమెరాలు, కంప్యూటర్ మౌస్‌వంటివి ఉదాహరణగా చెప్పవచ్చు. నిత్యం ధరించే దుస్తుల్లో కూడా గుండీలు కుడిచేతి వాటం దారులకు అనుకూలంగా ఉంటాయి. ప్యాంటు వెనుక జేబులో పర్సు తీయాలన్నా, కుడిచేతిని వినియోగించాలి.

● ఎడమ చేతి ప్రతిభావంతులు

ప్రపంచ విజేతఅయిన అలెగ్జాండర్, ప్రఖ్యాత చిత్రకారుడు లియోనార్డో డాలిన్సీ, మైకెలాంజిలో, ప్రముఖ శాస్త్రవేతలు న్యూటన్, ఐన్‌స్టీన్, సంగీత కళాకారుడు బిథోవెన్, క్వీన్ విక్టోరియా, ప్రఖ్యాత నటుడు చార్లీచాప్లిన్, అమితాబ్‌బచ్చన్, బిల్‌గేట్స్, అమెరికా అధ్యక్షుడు బరాక్‌ఓబామా, క్రికెట్ జట్టు మాజీ సారథి సౌరవ్‌గంగూలీ, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కూడా ఎడమ చేతి అలవాటు ఉన్నవారే.

అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే సత్యనారాయణ, పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

లక్ష్మీనగర్: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో ప్రతిభ చాటి దేశానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శనివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ సింగరేణి స్టేడియంలో జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఆర్‌టీసీ చైర్మన్ ముఖ్య అతి థిగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్నీ సౌకర్యాలు కల్పించాల ని సూచించారు.

క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సత్యనారాయణ హామీ ఇచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్ సత్య ప్రసాద్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కోదాటి తిరుపతి, నాయకులు బక్కి కిషన్, అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణమూర్తి, సతీష్, వెంకటేష్, కొమురయ్య, సంపత్, లావణ్య, బీరయ్య పాల్గొన్నారు

వేములవాడలో భక్తుల రద్దీ



వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు తరలివచ్చిన భక్తులు ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి, కల్యాణకట్టపై తల నీలాలు సమర్పిం చుకొని దర్మదర్శనం, శీఘ్రదర్శ నం ద్వారాస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడుమొక్కును భక్తులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుం డా ఆలయ అధికారులు ప్రత్యేకచర్యలు తీసుకున్నారు.

అనంత పద్మనాభస్వామికి అభిషేకం

శ్రావణ మాసం రేవతి నక్షత్రం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం శ్రీ అనంత పద్మనాభస్వామి వారికి పంచోపనిశత్తు ద్వారా అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం పులిహోర నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం అ నుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

రాజన్న సేవలో జడ్జీలు

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని పలువురు జడ్జీలు శనివారం దర్శించుకున్నారు. డి. వెంకటేశ్‌కుమార్ జడ్జ్ సిటీ కోర్ట్ హైదరాబాద్, రాధాకృష్ణ సబ్ జడ్జ్ నాంపెల్లి కోర్టు, భాస్కర్ మున్సిఫ్ జడ్జ్ ఆర్మూర్ వారు దర్శించుకున్నారు.